నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
శనివారం | జనవరి 25, 2025 | www.navatelangana.com



ప్రజాసేవ చేయడం అదృష్టంగా భావించాలి

- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రజాసేవ చేయడం ఒక అదృష్టంగా భావించాలని ప్రజలకు సేవ చేస్తే ఎన్నడు మరిచిపోరని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మున్సిపల్ పాలకవర్గం పదవీ విరమణ సభ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ తాను పోలీస్ ఉద్యోగంలో పనిచేసి పదవీ విరమణ పొందినప్పటికీ ప్రజలకు మరింత సేవ చేయాలనే ఆలోచనతో రాజకీయాల్లో పోటీ చేశానని, వర్ధన్నపేట నియోజకవర్గం ప్రజలు తనపై నమ్మకంతో అవకాశం కల్పించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేయవలసిన బాధ్యత నాపై ఉందన్నారు. గడచిన ఐదు సంవత్సరాలలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్‌లు 2020, 21 కరోనా పీరియడ్‌లో సేవలందించకపోయారని, అనంతరం ఎన్నికలు వచ్చాయని, అయినప్పటికీ చేసినన్ని రోజులు ప్రజల కోసం పాటుపడడం అదృష్టంగా భావించాలన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీతో పాటు గ్రామాల అభివృద్ధికి మీఅందరి సహాయసహకారాలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ సన్మాన కార్యక్రమంలో పాల్గొని వారి సేవలను కొనియాడారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్‌తో పాటు కౌన్సిలర్‌లను అభినందించారు. కాగా బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు కౌన్సిలర్లు మాత్రం అలకపెట్టారు. చివరకు కమిషనర్ మల్లి ఫోన్ చేసి కోరగా హాజరయ్యారు. కాంగ్రెస్, బిజెపి వారు హాజరు కాగా బీఆర్‌ఎస్ వారు మాత్రం అలిగి చివరకు హాజరుకావడం చర్చనీయాంశంగా మారింది. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ విజయసాగర్, ఎంపీడీవో వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ సుధీర్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆంగోతు అరుణ కౌన్సిలర్‌లు, ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు పత్రి భానుప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్‌కుమార్, జిల్లా మండల గ్రామ పార్టీ నాయకులు పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడి దంపతులపై దాడి అమానుషం..

- కాంగ్రెస్ నాయకుల అరాచకాలకు పోలీసులు వంత
- బాధితుడిపై కేసు నమోదు దుర్మార్గం..
- మారకపోతే మూల్యం చెల్లించకతప్పదు
- విలేకరుల సమావేశంలో

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హెచ్చరిక

నవతెలంగాణ-నర్సంపేట



కాంగ్రెస్ నాయకులు చేసే అరాచకాలు, కబ్జాలకు పోలీసులు వంతపాడడం మానుకోకపోతే తీవ్ర మూల్యం చెల్లించకతప్పదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో బీఆర్‌ఎస్ మాజీ కౌన్సిలర్ శివారాత్రి వెంకటమ్మస్వామి దంపతులను పెద్ది పరామర్శించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పెద్ది పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ నాయకుడి కుటుంబంపై కాంగ్రెస్ నాయకుడు దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడడం అమానుష చర్య అన్నారు. రోడ్డు వెడల్పు పేరిట శివరాత్రి స్వామి, వెంకటమ్మ ఇంటి గోడ కూల్చే కుట్రను చేశారన్నారు. మున్సిపాలిటి అధికారులు జారీ చేసిన అనుమతులను భేఖాతర్ చేసి కూల్చడానికి పూనుకోవడం కక్షపూరితమేనన్నారు. దీనిని ప్రశ్నించిన స్వామి దంపతులపై దాడి చేసి హత్య చేసేందుకు కాంగ్రెస్ నాయకులు పాల్పడడం దుర్మార్గమన్నారు. మహిళాపై విచక్షణారహితంగా దాడి చేస్తుండగా ఫోన్ చేస్తే పోలీసుల నుంచి స్పందన లేకపోయిందన్నారు. బాధితుడు పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తే కనీసం రశీదు ఇవ్వకపోగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కేసు నమోదు చేయడం అన్యాయమన్నారు. దాడికి పాల్పడిన వారిని వదిలేసి బాధితుడిపై కేసు నమోదు చేయడం నర్సంపేట పోలీసులకే చెల్లిందని విమర్శించారు. దెబ్బలతో పోలీసు స్టేషన్‌కు వెళ్లిన మహిళ పట్ల అమమానపరిచిన పోలీసులను ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. 30 ఏండ్లుగా అసైన్డ్ భూముల్లో నివసిస్తున్న సామాన్య ప్రజానికాన్ని కాంగ్రెస్ నాయకులు ఇబ్బందులకు గురిచేస్తుంటే సెటిల్‌మెంట్ చేసుకోవాలని పోలీసులు చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. వెంటనే పోలీసు ఉన్నతాధికారులు ఈ దాడులకు పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ నాయకులు చేసే అరాచకాలకు అంటకాగడం మానుకోకపోతే తీవ్ర మూల్యం చెల్లించతప్పదని హెచ్చరించారు. ఈసమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి, పార్టీ క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, బీఆర్‌ఎస్ యూత్ పట్టణాధ్యక్షులు రాయిడి దుష్యంత్‌రెడ్డి, కార్యదర్శి నాయిని వేణుచంద్, బీరం నాగిరెడ్డి, సంపంగి సాలయ్య మద్దెల సాంబయ్య, పైసా ప్రవీణ్, చుక్క అనిల్, పల్నాటి సాంబయ్య, బాబు, ఎండీ.ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

గజిబిజి గందరగోళం..!

- గ్రామసభ చిందరవందం..
- మధ్యలోనే వెళ్లిపోతున్న అధికారులు.

నవతెలంగాణ-సంగెం



మండలంలోని పల్లార్‌గూడ, నర్సా నగర్, సోమ్లా తండా, పెద తండా, గాంధీ నగర్, కాపుల కన పర్తి గ్రామాల్లో గురువారం నిర్వ హించిన గ్రామ సభలు, ప్రజా పాలన గ్రామసభలు చిందర వందంగా గందరగోళంగా వచ్చిన అధికారులను నిలదీస్తూ ఇబ్బంది పెడుతూ ప్రజలు వ్యతిరేకించారు. అయినా అధికారులు సంయమనం పాటిస్తూ వచ్చిన ప్రజలకి ఏదో సమాధానం చెబుతూ కాలయాపన చేస్తున్నారే తప్ప అసలు అర్హులైన లబ్ధిదారుల పేర్లను ప్రకటిం చలేకపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభలు అసంపూర్తిగా అధికారులు ముగిస్తున్నారు. లబ్ధిదారులు అడిగే ప్రశ్నలకు సమాధానం లేక మధ్యలోనే గ్రామ సభలో మమ అని ముగిస్తున్న అధికారులు. నిజమైన లబ్ధిదారులకు పేర్లు లేకపోవడంతో అడుగడుగునా అధికారులకు ఎదురుదాడి వస్తుంది. అనర్హులకు పథకాలను అందించడంతో అర్హులైన గ్రామస్తులు అధికారులను నిలదీయడంతో గ్రామసభలను మధ్యలోనే ముగిస్తున్నారు. మండ లంలోని పల్లార్‌గూడ గ్రామానికి చెందిన గ్రామ సభలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో రవీందర్ పథకాల్లో అర్హులైన అభ్యర్థులను ప్రకటించాలని సూచించగా స్పెషల్ ఆఫీసర్ ఆర్‌డబ్ల్యు ఎస్ ఏ ఈ రాజు ప్రభుత్వం ఇచ్చిన స్క్రిప్టును చదువుతూ ఇందిరమ్మ ఇల్లు అర్హత కలిగిన అభ్యర్థుల పేర్లు చదువుతుండగా తీవ్రమైన వ్యతిరేకత గ్రామస్తుల నుండి రావడంతో తాను చదివే స్క్రిప్టును చదివి ముగించాడు. ఏఒక్కరు పథకాలకు అర్హులుగా లేకపోవడంతో మధ్యలోనే గ్రామస్తులు నిలదీయగా మండల ఎంపీడీవో రవీందర్ మధ్యలో కలిగించుకొని ప్రభుత్వ పథకాలు అందరికీ అందుతాయని, ఇవి కేవలం ప్రతిపాదనలు మాత్రమే అని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందుతాయని గ్రామసభను ముగిస్తున్నట్లు ప్రకటించి మధ్యలోనే వెనుతిరిగారు. ఈకార్యక్రమాలలో మండల స్పెషల్ ఆఫీసర్లు కొమురయ్య, రమేష్, రాజు, నాయకులు నరహరి, సారంగం, రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ కక్కెర్ల కుమారస్వామి, కార్యదర్శులు రమేష్, శ్రీలత, రమేష్ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మంగ్త్యాతండాకు గుర్తింపు రావడం హర్షణీయం: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి



దేశంలోనే మంగ్త్యా తండాకు ప్రత్యేక గుర్తింపు రావడం హర్షణీయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పర్వతగిరి మండల పరిధిలోని మంగ్త్యాతండాలో 2022 సంవత్సరంలో ఉపాధి హామీ కూలీలతో ఒక నీటి కుంట నిర్మాణం చేపట్టారు. దీని గురించి 2023 సంవత్సరంలో భారత ప్రధానమంత్రి మన్ కీ బాత్ లో ప్రసంగించగా రేపు జరగబోయే గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రధాన మంత్రి వారి చేతుల అవార్డు అందుకోబోతున్న శుభ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాజీ సర్పంచ్ ఈర్యానాయక్, ఎంపీడీవో సంతోష్ కుమార్‌లను శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ జితేందర్ రెడ్డి, పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కూసం రామచందర్, బానోతు రమేష్, వెంకటేశ్వర్లు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు సమాజంలో ఎదుగుటకు ప్రోత్సహించాలి



- రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవదాయ శాఖామంత్రి కొండా సురేఖ
- శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికా దినోత్సవం, రోడ్డు భద్రత మాసోత్సవాలు

నవతెలంగాణ-వరంగల్

ఆడపిల్లలను ప్రోత్సహించాలని, బాలికలను సమాజంలో ఎదగనివ్వాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖామంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. జాతీయ బాలిక దినోత్సవం-2025, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం-2025 (ఈ నెల 1 నుండి 31 వరకు) ను పురస్కరించుకొని శుక్రవారం బల్దియా పరిధి 41 వ డివిజన్ శంభుని పేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్‌సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ పోశాల పద్మ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి కొండ సురేఖ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డీ ఆర్‌ఓ విజయలక్ష్మి, డీడబ్ల్యూవో రాజమణి, డీఈఓ జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఎంవీఐ జయపాల్‌రెడ్డి, బల్దియా అదనపు కమిషనర్ జోనా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి కొండా సురేఖ ఆడపిల్లలను రక్షించాలని ప్రతిజ్ఞ చేయించి, భేటీ బచావో బేటి పడావో పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆడపిల్లల లింగ నిష్పత్తిని కాపాడటం వారికి విద్యను చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం భేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని తీసుకొచ్చి పదేళ్లు పూర్తి చేసుకుందన్నారు. బాలికలు లింగ వివక్షను అధిగమించి తమ కలలను సాధించుకునేందుకు ఈకార్యక్రమం మెరుగైన వాతావరణాన్ని కల్పించిందన్నారు. అన్నారు. బాలికలలో ఏకాగ్రత, సమన్వయం, పోటీతత్వం ఉంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు.అర్ధరాత్రి ఆడపిల్ల స్వేచ్ఛగా తిరిగితేనే స్వాతంత్ర్యం వచ్చినట్టు గాంధీ తెలిపారని, నేడు అమ్మాయిలకు భద్రత అంతట కరువైందని, వయసుతో సంబంధం లేకుండా అమ్మాయిలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, ఆడ పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మొబైల్ ఫోన్ల వల్ల మంచి కంటే చెడు ఎక్కువ ఉందని అమ్మాయిలను సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. బాలికలు ఇష్టపడి చదివి తల్లితండ్రుల ఆశయాలను సాకారం చేస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించి భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రమాదాల బారిన పడకుండా, ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని మంత్రి సురేఖ అన్నారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. అంతకు ముందు బచావో బేటి పడావో అవగాహన ర్యాలీ లో మంత్రి, కలెక్టర్ పాల్గొన్నారు. నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంత్రి, మేయర్, కలెక్టర్‌లు జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను అందజేశారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ప్రభుత్వం బాలికల ఆరోగ్యం సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ పాఠశాలల్లో అందించడంతోపాటు డైట్ చార్జీలను కూడా పెంచిందన్నారు. ఈసంవత్సరం బాలిక భవిష్యత్తుతోపాటు సంరక్షణకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. చిన్నతనం నుండే తల్లిదండ్రులు పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. సమాజంలో మార్పు వచ్చిన ప్పుడే మహిళలకు రక్షణ ఉంటుందని ఈసంద ర్భంగా మేయర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ జిల్లాలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు విస్తృత స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలలో చైతన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సమాజంలో తల్లిదండ్రులు అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను కూడా ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పురుషులు చేయని కొన్ని కార్యాలను మహిళలు సాధించారని, వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గురిజాల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో మాట్లాడుతూ కిందటి ప్రభుత్వం పదేండ్లలో చేసింది శూన్యమని, కాంగ్రెస్ ఏడాదిలోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచే అభివృద్ధి, సంక్షేమం జోడేడ్ల మదిరిగా ముందుకు సాగిస్తున్నామన్నారు. గెలిచిన నాటి నుంచి ప్రజల్లో ఉంటున్నామని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఈనెల నుంచి 28 నుంచి అమలు చేసేందుకు ప్రభుత్వం అర్హులైన లబ్దిదారులను గుర్తిస్తుందని తెలిపారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500ల గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్‌ల ఉచిత విద్యుత్ అమలు చేసి ఎన్నికల హామీలను అమలు చేసి నిరూపించామని గుర్తు చేశారు. ప్రతిపక్ష పార్టీలు గ్రామ సభల్లో గొడువలు చేయాలని ప్రయత్నిస్తున్నారని వారికి ప్రజలే సమాధానం చెప్పాలన్నారు. అర్హుల మంజూరు జాబితాలో తమ పేర్లు రాలేదని ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. పథకాలు నిరంతరంగా కొనసాగుతాయని వారు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఈఅవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో పి.ఉమారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, తహసీల్దార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

నవతెలంగాణ-నర్సంపేట



అర్హులైన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలస్తుందని 19వ వార్డు కౌన్సిలర్ పెండెం రామానంద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 19వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో కౌన్సిలర్ లక్ష్మీ మాట్లాడుతూ ఎన్నికల సమ యంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులకు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో వార్డు ఆఫీసర్ స్రవంతి, ఆర్‌పీ చింతల మౌనిక, టీపీఎఫ్ సంధ్యారాణి, మాజీ మార్కెటీ కమిటీ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మాజీ వార్డు సభ్యులు పేరం బాబురావు, వార్డు యూత్ అధ్యక్షులు కొండి రాజేష్, కొలువుల స్వామి, అందె రంజిత, కొలువుల పవన్, కొలువుల శివ తదితరుల పాల్గొన్నారు.

ఎంపీడీవో శంకర్‌నాయక్‌కు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండలంలోని ఇస్లావత్‌తండా గ్రామపంచాయతీ లో శుక్రవారం స్థానిక ఎంపీడీవో శంకర్‌నాయక్ ను మాజీ సర్పంచ్ ఇస్లావత్ రమేష్‌నాయక్ గిరిజన ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని అందించి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో స్థానికులు మహమ్మద్ సర్వర్, దొనికి కొమురయ్య ఇస్లావత్ శ్రీనివాస్, సుందర్, వెంకన్న, రవికుమార్, మూడు వాగ్యా, రాంధన్, రవి, వెంకన్న, భూక్య రమేష్, భూక్యా భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



అంధ వికలాంగులకు ఆదరణ కరువు..!



- దయనీయ స్థితిలో మహబూబీ కుటుంబం
- సోదరుని మృతితో కుటుంబం చిన్నాభిన్నం
- నానామియతోటలో విషాద సంఘటన..
- ఆర్థిక సాయం కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-వరంగల్

నేటి సమాజంలో అన్ని అవయవాలు సక్రమంగా ఉన్నవారే మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలు అధికంగా కనపడుతున్నాయి. కాని ఒకే కుటుంబంలో ముగ్గురు అంధ వికలాంగులు ఉన్న కుటుంబాలు అరుదుగా కనిపిస్తూ ఉంటాయి. అలాంటి కుటుంబమే వరంగల్ కరీమాబాద్ నానామీయా తోటలో చోటుచేసుకుంది. కరీమాబాద్ నానామియాతోటలో ఉంటున్న మహబూబీ, మహమ్మద్ రషీద్ అక్కా తమ్ములు వీరికి మరొక సోదరుడు ఫిట్స్‌తో బాధపడుతూ మరణించారు. వీరికి పుట్టుకతో కళ్ళు లేకపోవడంతో తోడు లేనిదే ఎక్కడికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. గత 48 సంవత్సరాల నుండి ఈకుటుంబం ఆర్థికంగా వెనుకబడింది. మహబూబీ తల్లిదండ్రులు చాలా ఏళ్ల క్రితం చనిపోవడంతో కుటుంబానికి దిక్కు లేని స్థితి ఏర్పడిందని వారు వాపోయారు. ఎవరో ఒకరు మనసు కరిగి ఎంతో కొంత ఆర్థిక సాయం చేస్తే మరో కొంత ప్రభుత్వం నుండి వచ్చే వికలాంగుల పింఛన్‌తో కొంత మేరకు కుటుంబం గడుపుతున్న క్రమంలో ఇటీవల మహబూబీ సోదరుడు మరణించడం సోదరుని కుటుంబం కూడా మహబూబీ మీదనే ఆధారపడడం, వారి బాధ్యతలను చూసుకోవడం కూడా వీరి పైన పడటం వల్ల మరింత ఆర్థిక భారం పడడంతో కుటుంబం వెళ్ల తీయడం దినదినం ఒక సవాల్‌గా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహబూబీ సోదరుని కుమారుడైన ఖలీల్ కూడా అంగ వికలాంగుడు. ఒకే కుటుంబంలో ముగ్గురు వికలాంగులు కావడం కుటుంబం దిక్కు తోచని స్థితి నెలకొని ఉంది. ఇంత దయనీయమైన స్థితిలో ఎన్నో ఏళ్ల నుండి ఉంటున్న ఈకుటుంబానికి ప్రజా ప్రతినిధులు కనీసం పట్టించుకున్న పాపాన లేదని వారు కన్నీళ్ల పర్యంతమయ్యారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు పట్టించుకొని ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం చేసి అదుకోవాలని తమ గోడును వెళ్లబోసుకున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి.



నానా మీయా తోటలో కొన్నేళ్లుగా ఉంటున్నాం. అమ్మనాన్నలు చాల ఏండ్ల క్రితం చనిపోయారు. ప్రభుత్వం ఇచ్చే పింఛన్ వస్తుంది. ఇటీవల మా సోదరుడు చనిపోవడంతో వారి పిల్లలు తమపైనే భారం పడింది. సోదరుని కుమారుడు కూడా వికలాంగుడు కావడంతో ఇంట్లో ముగ్గురం పనులు చేయకపోవడం వల్ల కుటుంబం పూట గడవని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం స్పందించి తక్షణమే ఆర్థిక సాయం అందించాలి.

-మహబూబీ, నానమీయాతోట

ఇందిరమ్మ ఇల్లు అమలు చేయాలి



పుట్టుకతో గుడ్డివాళ్ళం కావడంతో తమ సొంత పనులను సైతం చేసుకోలేని పరిస్థితిలో ఉన్నాం. మా అన్న కూతురు తమకు తోడుగా ఉండి బాగోగులు చూసుకుంటుంది. మాకు ఉన్న స్థలంలో ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇల్లు, లేదా డబుల్ బెడ్ రూమ్ అయినా అమలు చేయాలి.

-రషీద్, నానామీయా తోట

ప్రభుత్వం ఉపాధి కల్పించాలి



ఇటీవల తల్లి దండ్రులు చనిపో వడంతో మా అత్త మహ బూబీ ఇంట్లో ఉంటున్నాం. ముగ్గురం వికలాంగులం కావడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. .మా చెల్లి యాస్మిన్‌తో నలుగురం ఏ పని చేయకపోవడంతో కుటుంబం గడవడం కష్టంగా ఉంది. అందువల్ల ప్రభుత్వం ఉపాధి కల్పించాలి.

-ఖలీల్, నానామీయా తోట



టీడీఎస్ వసూళ్లు నిలిపివేయండి

- ఐటీ కమిషనర్‌కు చాంబర్ ప్రతినిధుల విజ్ఞప్తి

నవతెలంగాణ-కాశిబుగ్గ

అడ్తిదారుల నుండి టీడీఎస్ వసూళ్లు నిలుపుదల చేసి న్యాయం చేయాలని చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ఇన్కమ్ టాక్స్ ప్రిన్సిపాల్ చీఫ్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఐటి ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మితాలి మధుస్మితను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు, అడ్తి అండ్ కమిషన్ ఏజెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం పెంటయ్య, అడ్తి సెక్షన్ అధ్యక్షుడు ఎన్‌రెడ్డి లింగారెడ్డి, చిల్లీస్ సెక్షన్ అధ్యక్షుడు రాజేష్, డి.కరాణిలు మాట్లాడుతూ 1940 సెక్షన్ ప్రకారం టీడీఎస్ వసూళ్లు అడ్తిదారులకు వర్తించవన్నారు. టీడీఎస్ విధించడంపై అభ్యంతరాలను తెలియజేస్తూ అడ్తిదారులు, రైతుల ప్రతినిధులని వారి ఉత్పత్తుల క్రయవిక్రయాలలో సహకరిస్తూ కమిషన్ మాత్రమే రైతుల నుండి తీసుకుంటున్నందున టీడీఎస్ అడ్తిదారుల నుండి వసూలు చేయడం న్యాయ సమ్మతం కాదన్నారు. తమ వినతిపై ఐటీ కమిషనర్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే తగిన నిర్ణయం తీసుకొని స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

టీఎన్జీవోస్ వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-వరంగల్

హైదరాబాద్ నాంపల్లి టీఎన్‌ఎస్ భవన్‌లో టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా వాల్ క్యాలెండర్ ను జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్‌కిషన్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్, కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి ముజీబ్‌ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ త్వరలోనే ఉద్యోగుల సమస్యల పరిష్కారం జరుగుతుందని, ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు ఉద్యోగులుగా తమ వంతు బాధ్యతగా పనిచేయాలని వారన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్, జిల్లా అధ్యక్షులు రామ్ కిషన్, వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర సహాఅధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణగౌడ్, రాష్ట్ర కోశాధికారి రామినేని శ్రీనివాస్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బూరుగు రవి, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సుమన్ కార్యదర్శి గాజే వేణుగోపాల్, కేంద్ర సంఘ కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాఅధ్యక్షులు లావుడియా పేమానాయక్, ఉపాధ్యక్షులు గద్దల రాజు, సంఘ నాయకులు మధు, సందీప్, గణేష్, మాశెట్టి శ్రీనివాస్, కిరణ్ చిరంజీవి, అజార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 37వ డివిజన్‌లో శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ ప్రారంభించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి రూ.10లక్షల నిధులతో ఖిలా వరంగల్ ఏకశిలా గుట్ట నుండి వాటర్ ట్యాంక్ వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ సహకారంతో డివిజన్‌లో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రాబోయే కాలంలో మరిన్ని నిధులు తీసుకువచ్చి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బోయిని దూడయ్య, నాయకులు బెడద వీరన్న, అర్షం రాంబాబు, ముఖబీర్, బంగారి శ్రీనివాస్, బోలుగొడ్డు శ్రీనివాస్, ఫయీమ్, కిరణ్, రాంబాబు, రాము, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి జూనియర్ టెన్నికాయిట్ ఎంపికలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



41వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల టెన్నికాయిట్ పోటీల ఎంపికలు గురువారంహనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో బాలబాలికల ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలకు సుమారు 100 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టెన్నికాయిట్ వరంగల్ జిల్లా కార్యదర్శి గోకారపు శ్యాంకుమార్, హనుమకొండ జిల్లా టెన్నికాయిట్ కార్యదర్శి అల్వాలరాజ్‌కుమార్, కోశాధికారి జహార్, వివిధ జిల్లా నుండి వచ్చిన పీఈటీలు పాల్గొన్నారు.

కేయూలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థులు కోసం శుద్ధమైన తాగు నీటి సరఫరా నిమిత్తం విశ్వవిద్యాలయ కామన్‌మెస్, విశ్వవిద్యాలయ పద్మాక్షి మహిళా హాస్టల్‌లో ఏర్పాటు చేసిన యూనిట్ లను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు.బాలవికాస కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఈ వసతి ఏర్పాటు చేసారు. సౌకర్యంతో క్యాంపస్ లో శుద్ధమైన తాగునీటి కొరత తీరనున్నది.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మలారెడ్డి, ఆచార్య బి.సురేష్‌లాల్, డాక్టర్ బి.రమ,డాక్టర్ ఎన్.సుదర్శన్, డాక్టర్ సుకుమారి, డాక్టర్ ఎం.నవీన్, పుల్లూరి సుధాకర్, అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, వసతిగృహ సంచాలకులు డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్, మధు, గోపాల్, హాస్టల్, బిల్డింగ్ డివిజన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సుదర్శన్ మృతి తీరని లోటు

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రానికి చెందిన విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యుడు కడివెండి సుదర్శన్ చారి ఇటీవలే అనారోగ్యంతో మతి చెందగా.. మండల అధ్యక్షుడు కడివెండి నరేందర్‌చారి ఆదేశాల మేరకు గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి ఆధ్వర్యంలో శుక్రవారం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ సంఘం తరపున 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేందర్ చారి, ప్రధాన కార్యదర్శి బండ్లరాజుచారి, కోశాధికారి కడివెండి ప్రశాంత్‌చారి, సలహాదారులు బండోజు రమేష్ చారి, క్రిష్ణాది సాంబయ్య చారి, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-దామెర

మండలంలోని ఊరుగొండ గ్రామానికి చెందిన కూనాటి సంజీవరెడ్డి ఇటీవల మరణించగా ఊరుగొండ రెడ్డి సంక్షేమ సహకార సంఘం గౌరవ అధ్యక్షులు మల్లాడిరాజిరెడ్డి, అధ్యక్షులు లక్కిడిచెన్నారెడ్డిలు మృతుడి కుమారుడు భరత్ కుమార్ రెడ్డికి రూ.26వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిసంక్షేమ సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రేవూరికి కాంగ్రెస్ నేతల ఘన స్వాగతం

నవతెలంగాణ-ఆత్మకూరు



విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డికి శంషాబాద్ విమానాశ్రయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, నాయకులు కక్కెర్ల రాధిక రాజు, ఏరుకొండ రవీందర్‌గౌడ్, రేవూరిరణధీర్‌రెడ్డి, మాదాసి శ్రీధర్, తనుగుల సందీప్, కోమాకుల శ్రవణ్, మంగ రాజులు ఘన స్వాగతం పలికారు.

మండల విద్యాశాఖ అధికారి రవీందర్ మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి



హసన్‌పర్తి మండల విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఇసరి రవీందర్ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. ఆయన కిడ్నీసంబంధిత వ్యాధితో ఆసుపత్రిలో డయాలసిస్ చికిత్స పొందేవారు. హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన స్వస్థలం సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట కాగా, వృత్తిరిత్యా గత ఏడాదికాలంగా హసన్‌పర్తి మండలంలో విధులు నిర్వర్తిస్తున్నారు.వీరికి భార్య ఇద్దరుకుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని డీఈవో వాసంతి, జిల్లా సెక్టోరియల్ అధికారులు తదితరులు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

47వ డివిజన్ బీసీసెల్ అధ్యక్షులుగా సాయినాథ్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కాంగ్రెస్ పార్టీ 47వ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులుగా వలిశెట్టి సాయినాథ్ పటేల్‌ను కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బొమ్మతి విక్రమ్, 47వ డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఇచ్చిన ప్రతీఆదేశాన్ని పాటిస్తూ 47వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అందరి సహకారం తీసుకుంటూ ముందుకువెళతానన్నారు.

స్థానిక సంస్థల్లో లబ్ధికే గ్రామసభలు

నవతెలంగాణ-దామెర

స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికేనా ఈ గ్రామ సభలు కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్నదని బీజేపీ మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో మాట్లాడుతూ సర్పంచులు లేని గ్రామసభను ఎందుకు నడుపుతున్నారని ప్రజలు అడుగుతున్నారని అన్నారు.

నందనంలో ఉచిత పశువైద్య శిబిరం

నవతెలంగాణ-ఐనవోలు



వర్ధన్నపేటవ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నంద నంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట మార్కెట్ పరిధిలోని ఒకగ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేయడానికి బడ్జెట్ కేటాయించడం జరిగిందని రైతులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బండి సంపత్, కర్ర మాలతి, మార్కెట్ సిబ్బంది, మండల సత్యం, కాగిత ఏకాంబరం, న్యాలమ్ సంపత్, చెవు సమయ్య, బుర్ర కుమారి, పిట్టల రాజు, రైతులు సోమయ్య, పెసరి సంపత్‌లు పాల్గొన్నారు.

రాజ్యాంగ పీఠిక, అంబేద్కర్ చిత్రపటాలు పెట్టాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగ అమలు రోజున జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ గ్రంథాన్ని, జెండా వద్ద డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేయాలని డీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదం రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్షఉత్తరాల పోస్టుకార్డు ఉద్యమంలో భాగంగా శుక్రవారం స్థానిక పోస్ట్ ఆఫీస్‌లో ఉత్తరాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధర్మసమాజపార్టీ, తెలంగాణ బీసీ,ఎస్సీ,ఎస్టీ రాజ్యాధికార సాధన జాక్‌నాయకులు ఉమ్మడిగా ఉత్తరాలను పోస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సలీం పాషా, మండల అధ్యక్షులు బాలాజీ రజనీకాంత్ , బీసీ ఎస్సీ, ఎస్టీ సాధన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా పోటీల్లో టీజిఆర్ఎస్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-వేలేరు

జిల్లాస్థాయి రోడ్‌సేఫ్టీ పోటీల్లో తెలంగాణ గురుకుల పాఠశాల కళాశాల వేలేరు విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. జిల్లాస్థాయి జూనియర్ స్కిట్ పోటీల్లో మొదటిస్థానంలో ఏడవతరగతి విద్యార్థులు ఎస్.రుత్విక్, కే.ప్రణవ్, కే.గౌతమ్‌లు నిలిచారు. ఉపన్యాస పోటీల్లో జిల్లా స్థాయిలో తృతీయస్థానంలో ఏడవ తరగతి విద్యార్థి ఎస్.రుత్విక్, జూనియర్ విభాగంలో తృతీయ స్థానంలో ఏడవతరగతి విద్యార్థి సిహెచ్.తనిష్‌నిలిచారు. గెలుపొందిన విద్యార్థులను ఎంఈవో ఎం.చంద్రమౌళి, ప్రిన్సిపల్ అజయ్‌కుమార్, ఉపాధ్యాయ బందం, సిఆర్‌పి మొగిలిచెర్ల శ్రీనివాస్, విద్యార్థులు అభినందించారు.

సాంకేతిక పరిశోధనలో ఈ జర్నల్స్ పాత్ర కీలకం

నవతెలంగాణ-హసన్‌పర్తి



నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు నూతన సాంకేతిక అంశాల పరిశోధనలకు ఈ జర్నల్స్ కీలక పాత్ర పోషిస్తాయని వరంగల్ కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి అన్నారు.శుక్రవారం కిట్స్ వరంగల్ లో నింబస్ డిజిటల్ లైబ్రరీ ప్లాట్‌ఫారమ్ ద్వారా అకడమిక్ ఎక్సలెన్స్ అనే సాంకేతిక అంశంపై ఒకరోజు వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ నూతన పరిశోధనల ఆవిష్కరణలు,ఇంక్యుబేషన్ కు ఈ-జర్నల్స్ అవసరం అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి వెల్లడించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అతిథివక్త, కర్నాటక రాష్ట్రానికి చెందిన మణికందన్ జయకష్ణన్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో రిమోట్ యాక్సెస్ అప్‌గ్రేడ్ వెర్షన్ గురించి హైలైట్ చేసారు. సాహిత్యం,క్రమబద్ధమైన సమీక్ష కోసం సంబంధిత సమాచారాన్ని కనుగొనడం, పరిశోధనలు, ప్రాజెక్టుల రూపకల్పన, లోతైన విషయపరిజ్ఞానం, ఉద్యోగ సాధనలో ఈ జర్నల్స్ తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్, గ్రంథ పాలకుడు డాక్టర్ కే.ఇంద్రసేనారెడ్డి, లైబ్రరీ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బి.రమాదేవిలు పాల్గొన్నారు.

విభిన్న రంగాల్లో బాలికలదే ప్రథమ స్థానం : ఎమ్మెల్యే నాయిని





నవతెలంగాణ-నయీంనగర్

విభిన్నరంగాల్లో బాలికలు రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ లోని అంబేద్కర్‌భవన్‌లో శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటీబచావో-భేటీ పడావో దశాబ్ది ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, నగర మేయర్ గుండు సుధా రాణి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, డీడబ్ల్యుఓ జయంతి, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ బాలికల్లోని సృజనాత్మకతను వెలికి తీసేవిధంగా చాలా మంచి కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. రాణి రుద్రమదేవి పాలించిన జిల్లా ఇది అని పేర్కొన్నారు. జిల్లాలో ఎంతోమంది మహిళా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారని తెలిపారు. మహిళా ఐఏఎస్‌లు జిల్లాలోనే అధికంగా పనిచేశారని, మహిళలు ఏ విషయంలోనూ తక్కువ కాదు అని, విభిన్న రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని, ప్రథమ స్థానం సాధిస్తున్నారన్నారు. సమాజంలో ఏదైనా కలుషితం కావచ్చు గాని ఒక్క తల్లి ప్రేమ మాత్రం ఎప్పుడు కలుషితం కాలేదన్నారు. ఆడపిల్లలకు తండ్రిపైనే ఎక్కువగా ప్రేమ ఉంటుందన్నారు.బాలికలకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి లింగ వివక్షతను అరికట్టాల్సిన అవసరం ఉందని, బాలికలను చదువు, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో ప్రోత్సహించాలన్నారు. గుండు సుధారాణి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు పెద్దఎత్తున నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వాలు, ప్రజల సహకారంతోనే అన్ని కార్యక్రమాలు విజయవంతమవుతాయని రాజేందర్‌రెడ్డి అన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని తొలుతా రాజస్థాన్ రాష్ట్రంలో ప్రారంభించారని పేర్కొన్నారు. దేశంలో బాలికల నిష్పత్తి తగ్గుతున్న నేపథ్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు. జిల్లాలో లింగనిర్ధారణ పరీక్షల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, బాలికలు చదువులు, వివిధ రంగాల్లో జాతీయస్థాయిలో ర్యాంకులు సాధిస్తున్నారని అన్నారు. క్రమశిక్షణ, కష్టపడే తత్వంతో బాలికలు వివిధ రంగాల్లో ముందంజలో నిలుస్తున్నారని, బాలికలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, చుట్టుఉన్న వారు ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. బాలికలు క్రమశిక్షణ, పట్టుదలతో ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు, ఆస్ట్రోనాట్స్ కాగలుగుతున్నారని పేర్కొన్నారు. బాలికలందరికీ జాతీయ బాలిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వివిధ పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థల విద్యార్థినులు అద్భుతంగా సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. పాటలు పాడడంతో పాటు వివిధ గీతాలకు నృత్య ప్రదర్శనలు చేసి అలరించారు. విద్యార్థినుల ఆటాపాటలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యాసాంస్కృతిక, క్రీడావిభాగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు అతిథుల చేతుల మీదుగా శాలువాలు, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బాలికల సంరక్షణ చట్టం నియమాలు, లింగ నిర్ధరణ చేస్తే చట్ట ప్రకారం తీసుకునే చర్యల గురించి తెలిపే పోస్టర్స్ ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో డిఈవో డి. వాసంతి, 57వ డివిజన్ కార్పొరేటర్ నల్ల స్వరూప రాణి ,డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య రెడ్‌క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ.వి. శ్రీనివాస్‌రావు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆర్జెడీ ఝాన్సీలక్ష్మీబాయి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ సుధాకర్, రాజేంద్రప్రసాద్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సౌరం ప్రవీణ్ కుమార్, మహిళలు, పిల్లలు, వివిధ శాఖల అదికారులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు తమ హక్కుల గురించి తెలుసుకోవడం తప్పనిసరి

నవతెలంగాణ-నయీంనగర్



ఆడపిల్లలకు తమ హక్కుల గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత తప్పనిసరి అని జిల్లాప్రధాన న్యాయమూర్తులు వీబీ.నిర్మలా గీతాంబ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయికుమార్, క్షమాదేశ్‌పాండే న్యాయ సేవా సదన్‌లో బాలికలకు విద్య, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, మొదలగు అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా ప్రధాన న్యాయమూర్తులు వీబీ.నిర్మలాగీతాంబ, సిహెచ్.రమేష్‌బాబు పాల్గొని మాట్లాడుతూ లింగ వివక్షను రూపుమాపడానికి, మహిళా సాధికారత కోసం సమాజంలోని బాలికలందరూ విజ్ఞానవంతులై, చురుకుగా వ్యవహరించాలని సూచించారు. బాల్యవివాహాలను నిరోధించి, హింస నుంచి వారిని రక్షించడానికి కుటుంబం, మిత్రులు, ఉపాధ్యాయులు అంతా కృషిచేయాలని సూచించారు. బాలికలపై అత్యాచారాలు జరిగినా, వేధింపులకు గురైనా 1098, 100 , 9391907362 నెంబర్లకు సమాచారం అందిస్తే సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు చేపడతారని తెలిపారు. బాలికా సంరక్షణ కోసం న్యాయ సేవాధికార సంస్థలు కషి చేస్తాయని, ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతలను న్యాయ సేవాధికార సంస్థ దష్టికి తీసుకురావాలని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ఉభయ జిల్లాల న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్, హనుమకొండ కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండే, వరంగల్, హనుమకొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, షీ టీం, భరోసా, ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్స్ సుజాత, సువర్ణ, వెంకన్నసుభాష్,వరంగల్ హనుమకొండ జిల్లాల వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినులు, బాలలసంరక్షణ విభాగంలో పనిచేయుచున్న వివిధ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇదేనా ఇందిరమ్మ రాజ్యం.. గ్రామ సభల్లో ప్రజల ఆక్రోషం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఇచ్చిన వారికే ఇండ్లు, పథకాలు ఇవ్వడమేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం జరిగిన గ్రామసభల్లో ప్రజలు అధికారులు నిలదీశారు. మండలంలోని దామర గ్రామంలో గ్రామసభ నిర్వహించగా ఉన్నవారికే లిస్టులో పేర్లు ఉన్నాయని నిరుపేదలైన తమ పేర్లు ఎందుకు లేవని అధికారులనూ నిలదీశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకంలో భూమిలేని నిరుపేదలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వ అధికారులు ఉపాధిహామీ పథకంలో 2003లో 20రోజులు, 2004లో 20రోజులు పని చేసి ఉండాలని నిబంధనలు పెట్టడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధికూలికి వెళ్తే రోజుకు రూ.70లు, వ్యవసాయ కూలి పనులకు వెళితే రోజుకు రూ.400లు వస్తున్నాయని మేము ఉపాధి పనికి వెళ్లలేదని తెలిపారు. ఉపాధిపనితో సంబంధం లేకుండా నిరుపేదలైన తమకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

మండలంలో ఉపాధి జాబ్ కార్డు ఉన్న కూలీలు 10 వేలపైన ఉంటారు. అధికారులు మాట్లాడుతూ, మాకు ఉన గైడ్‌లైన్స్ ప్రకారం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అందరికీవస్తాయని సంజాయించారు. అయినప్పటికీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో, కాంగ్రెస్ నాయకులు సర్దిచెప్పారు. ఇప్పుడు తప్పిపోయినా వచ్చే లిస్టులో తప్పనిసరి మీ పేర్లు వస్తాయని చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

మండలంలో 19 గ్రామ పంచాయతీలు ఐదు అనుబంధ గ్రామాలు సుమారు 42 జనాభా 33 ఓటర్లు ఉన్నారు. పథకాల వివరాలను 'నవతెలంగాణ' తహసిల్దార్ జగత్‌సింగ్, ఎంపీడీవో విజయ్‌కుమార్ ను, సంప్రదించగా శనివారం సాయంత్రం కల్లా ఎన్ని అప్లికేషన్ వచ్చాయి ఎంత మంది లబ్ధిదారు వివరాలు తెలుపుతామన్నారు.

రైతుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-ధర్మసాగర్



దేవాదుల ఎత్తిపోతల పథకం లిఫ్ట్ ఇరిగేషన్ కు రైతుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని ధర్మపురం గ్రామంలో ధర్మసాగర్ మండలం ధర్మపురం, మలక్‌పల్లి గ్రామాలమధ్య ఏర్పాటు చేయనున్న మల్లన్నగండి ఎత్తిపోతలపథకం ద్వారా లిఫ్ట్-3 పంపుహౌస్, పైప్‌లైన్ నిర్మాణపనులకు ఎమ్మెల్యే శంకు స్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ దేవాదులప్రాజెక్టు స్టేషన్ ఘనపూర్‌నియోజకవర్గ వరప్రదాయినిఅనీ, దేవాదులను గత పాలకులు పట్టించుకోలేదన్నారు. గతప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఉన్నప్పుడే రూ.105 కోట్లతో 3లిఫ్ట్ లకు మంజూరు తెచ్చానని అన్నా రు. 3లిఫ్ట్‌లలో లిఫ్ట్-3 పనులను కేవలం 6నెలలో పూర్తిచేసి పంట పొలాల కు సాగు నీరందిస్తాను ఇందుకు రైతులసహకారం చాలా అవసరమని తెలి పారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయానికి పెద్దపీటవేసి జనవరి 26నుండి వ్యవసాయం చేసే ప్రతీ ఎకరానికి రైతుభరోసా ఇచ్చిన ప్రతీహామీని నెరవేరు స్తామన్నారు. ఒక్క ఏడాదిలోనే రూ.750కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ పనులను 6నెలలో పూర్తి చేసి వానాకాలం లోగావంగాలపల్లి, ధర్మపురం, మలక్‌పల్లి, వెంకటాపూర్ గ్రామాల చెరువులునింపి పంట పొలాలకు గోదావరి జలాలు అందిస్తానని హామీ ఇచ్చారు. గత పాలకులు అవినీతి, అక్రమాలకు నియోజకవర్గాన్ని అడ్డాగా మార్చారాని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అమ్ముకున్నారని ఆరోపించారు. అభివృద్ధికి అడ్డం పడేవారిని, అవినీతికి పాల్పడేవారిని దూరం పెట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నీటిపారుదలశాఖ ఎస్‌సీ సుధీర్, ఈఈ ప్రవీణ్, డిఈ శ్రీకాంత్, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో బీడీటీ బృందం తనిఖీలు

నవతెలంగాణ-ఎన్జీఓస్ కాలనీ



గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. వరంగల్ , కాజీపేట రైల్వే స్టేషన్లలో బాంబ్ నిర్మూలన దళం (బిడిటి) బృందం శుక్రవారం ముందస్తు తనిఖీలు నిర్వహించింది. తనిఖీల సమయంలో ప్రయాణీకుల సామానును ఎక్స్‌రే మెషిన్ల ద్వారా పరిశీలించారు. స్టేషన్ ప్లాట్‌ఫాంలు, ఇతర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా ఉన్నవస్తువులను గుర్తించి పరిశీలించారు.ఈతనిఖీల లక్ష్యం ప్రయాణికుల భద్రతను నిర్ధారించడం. ఏదైనా అవాంఛనీయ సంఘటనను అడ్డుకోవడం, శాంతియుత వాతావరణాన్ని కాపాడటం కోసమే నిర్వహిస్తున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే రైల్వే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ రక్తదానం శిబిరం

నవతెలంగాణ-నయీంనగర్



ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జెఎస్.షిండే 75వ జన్మదినం, ఏఐఓసిడి ఆవిర్భవించి 50ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ లో తలసేమియా బాధితులను కాపాడేందుకు ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణిలు రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ పి.విజయ్ చందర్‌రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ.శ్రీనివాస్‌రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణు గోపాల్, హనుమకొండ జిల్లా కెమిస్ట్స్‌డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.శ్రీనివాస్, కార్యదర్శి ఎం.మధుకర్ రావు, కోశాధికారి పి.శ్రీనివాస్, రెడ్‌క్రాస్ సిబ్బంది, రక్త దాతలు పాల్గొన్నారు.

బీసీ బహిరంగ సభ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఫిబ్రవరి 2న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో తలపెట్టిన బీసీ బహిరంగ సభను బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తీన్మార్ మల్లన్న టీం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్ అన్నారు. మండల కేంద్రంలో తీన్మార్ టీం ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర చేశారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ ఫిబ్రవరి 2న ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహించబోయే బహిరంగ సభకు శాయంపేట మండలం నుంచి బీసీలు అధికలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న శాయంపేట మండల అధ్యక్షులు తీన్మార్‌జై, సభ్యులు పిట్టల వెంకటేష్. విష్ణువర్ధన్, సంతోష్, రంజిత్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం







నవతెలంగాణ-శాయంపేట

సంక్షేమ పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణరావు అన్నారు.మండలంలోని శాయంపేట, పత్తిపాక, గోవిందాపూర్, కొప్పులరాజుపల్లి, సాదనపల్లి గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించగా శాయంపేట గ్రామ సభలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథి గా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 26 నుండి అమలు చేయబోతున్న రైతుభరోసా ఇందిరమ్మ ఇండ్లు, ఆహారభద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రజా ప్రభుత్వంలో అర్హులైన లబ్దిదారులకు అందేలా చూస్తానని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గానికి 3500ఇండ్లు మంజూరయ్యాయని ఇల్లులేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓనారాయణ, తహసిల్దార్ సత్యానా రాయణ, ఎంపీడీఓ ఫణిచంద్ర, ఏఓ గంగాజమున, ఏపీఓ అనిత , కనీస వేతన సలహామండలి సభ్యులు బాసాని చంద్రప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నక్కలగుట్ట : సంక్షేమ పథకాలు అందరికీ అందు తాయని 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు అన్నారు. శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సహకారంతో 31 డివిజన్ పరిధిలో ఉన్న ప్రతి పేదవాడికి ఇల్లులేని వారికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డు అందించేందుకు కృషి చేస్తానన్నారు. శుక్రవారం దరఖాస్తు చేసుకోని వారు కాజీపేటసర్కిల్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. 31వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్లకు 444, ఆహారభద్రత కార్డులకు 795 దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ఐ కృష్ణ, పన్నుల విభాగం ఆర్ఐ రజిని, సుబేదారి ఎస్ఐ ఫణి, జీడబ్ల్యుఎంసీ వార్డు అధికారి లోకనాథం, బిల్లు కలెక్టర్లు, రెవెన్యూ, మెప్మా, అగ్రికల్చర్, ఐసిడిఎస్, ఆర్‌పీలు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : గెలిచినా నాటి నుంచి నిత్యం ప్రజల్లోనే ఉంటున్నామని, ప్రజాపాలన అందిస్తున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజా ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ప్రజాపాలన ఇందిరమ్మ ఇళ్ళు, కొత్తరేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా 9వ డివిజన్ రాయపుర, 6వ డివిజన్లలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సహాయ కేంద్రాలను పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే అభివృద్ధి, సంక్షేమం జోడేడ్ల మాదిరిగా ముందుకు సాగిస్తున్నాం. గడిచిన పదేళ్లకాలంలో గత పాలకులు కొత్త రేషన్‌కార్డు కానీ, కొత్త ఇండ్లు కానీ ఇచ్చిన దాఖలాలు లేవు కానీ ఇప్పుడు మాత్రం నక్క జిత్తులుగా నాటకాలు వేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.నాడు ఎన్నికలహామీలలో భాగంగా ఆరు గ్యారెంటీల అమలులో ఉచిత బస్సుప్ర యాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీలు అ మలులో ఉన్నాయని గుర్తుచేశారు.నిజమైనఅర్హులకు తప్పకుండ పథకాలు అమలు జరుగుతాయాని అనర్హులు, ప్రతిపక్ష పార్టీలు గొడవలు చేయాలని చూస్తున్నారని ప్రజలే వాళ్ళకి సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. అర్హులకు పేరు నమోదు కాకుంటే ఇబ్బంది పడాల్సిన అవసరంలేదని ఈ పక్రియ నిరంతరం అని గుర్తుచేశారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్ నేరుగా తిరుగుతున్నానని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. లబ్ధిదారులు ఎవరికీ డబ్బులు ఇవ్వకూడదని, ఇచ్చిన వారిని తీసుకున్న వారిని ఉపేక్షించేది లేదు అని తెలిపారు. ఈనెల 26 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అర్హులైన వారికీ కొత్త రేషన్ కార్డు మరియు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తారు.

ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాంరెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నేటి సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో రాణించాలంటే చదువొక్కటే సాధనమని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాంరెడ్డి అన్నారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ...పేదరికం, బాల్య వివాహాలు అనేవి బాలికల అభివృద్ధికి అతిపెద్ద ఆటంకాలు అని వాటిని అధిగమించి ముందుకు సాగాలని జడ్జి సూచించారు.పాఠశాలలో జరుగుతున్న క్రీడా పోటీలను జడ్జి ప్రారంభించి విద్యార్థినులతో కలిసి కాసేపు కబడ్డీ ఆడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ తదితరులు పాల్గొన్నారు.

మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు మంత్రులు సన్మానం



నవతెలంగాణ-ములుగు

పదేండ్లుగా మల్లంపల్లిని మండలం చేయాలని మండల సాధన సమితి పేరుతో జేఏసీని ఏర్పాటు చేసి ఎన్నో పోరాటాలు చేసి మల్లంపల్లి మండలం సాధించిన యువకుడు, సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజును మంత్రులు సీతక్క, కొండా సురేఖ శుక్రవారం అభినందిస్తూ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ పోరాటాల ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నట్లు యువకుల సారధ్యంలోనే మల్లంపల్లి మండలం సాధ్యమైందని అన్నారు. సత్కరించిన మంత్రులకు రాజు కృతజ్ఞతలు తెలిపారు.

సమ్మక్క-సారక్కలా జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తాం

మెరుగైన సేవల సౌలభ్యం కోసమే మండలాల ఏర్పాటు

సమిష్టి పోరాటంతోనే సమస్యల పరిష్కారం

మంత్రులు కొండా సురేఖ, సీతక్క



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా అభివృద్ధి కోసం సమ్మక్క-సారలమ్మలా పని చేస్తామని మంత్రులు కొండా సురేఖ, సీతక్క అన్నారు. ప్రభుత్వం మల్లంపల్లిని నూతన మండలంగా ఏర్పాడు చేయడంతో శుక్రవారం పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కలు ఎంపీ బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ఆర్డిఓ వెంకటేష్‌లతో ప్రారంభించారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్లంపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పోరాటాలతోని సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివద్ధి కోసం మంత్రి సీతక్క తాను సమ్మక్క-సారలమ్మ లాగా పని చేస్తున్నామని తెలిపారు. ప్రజలు అమాయకులు కారని, గత ప్రభుత్వంలో నాయకులు మోసపూరిత వాగ్దానం ఇవ్వడంతో కాంగ్రెస్‌కు పట్టం కట్టారని అన్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మల్లంపల్లి ప్రజల పదేండ్ల సుదీర్ఘ పోరాటన్ని గుర్తించి ముఖ్యమంత్రి మండలంగా ఏర్పాటు చేశారని, శాసనసభ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో ఇచ్చిన హామీని అమలు చేశారని అన్నారు. మల్లంపల్లి గ్రామాల ప్రజల సమిష్టి పోరాట ఫలితంగానే మండల ఏర్పాటు జరిగిందని, రానున్న రోజులలో మల్లంపల్లి మండలంలో శాశ్వత ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నూతన మండల పరిధిలోని ఉమర్‌ఖాన్ భూములకు సంబంధించిన విషయంలో జిల్లా కలెక్టర్‌తో చర్చించి అర్హులైన పేదలకు భూమి పట్టాలను చేస్తామని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో పలు రకాల పంటలు పండిస్తున్న రైతులకు రెండు పంటలు పండించే విధంగా సాగునీరు అందజేస్తామని, మండలంలో మార్కెట్ యాడ్ కోసం ఎంపీ ఫండ్ నుండి 50లక్షలు కేటాయించాలని మంత్రి సీతక్క ఎంపీ బలరాంనాయక్‌ను కోరారు. గ్రామాలలో నిజమైన లబ్ధిదారులను గుర్తించడానికి గ్రామసభలను ఏర్పాటు చేశామని, కొందరు కావాలనే అలజడి సష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మహిళలు అభయహస్తం కింద పొదుపు చేసుకోగా పావుల వడ్డీకే రుణాలు ఇస్తామని చెప్పి మహిళల రుణాలను పలు పథకాలకు వాడకం అట్టి డబ్బులు నేటి ప్రభుత్వం చెల్లిస్తున్నదని, మాట ఇస్తే తప్పకుండా మరో రెండు పథకాలను అమలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా ఎంతగానో అభివద్ధి చెందుతున్నదని, మల్లంపల్లి మండలాన్ని జేడి మండలంగా నామకరణం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ఎమ్మార్వో విజయభాస్కర్, పిఏసిస్ చైర్మెన్ బొక్క సత్తిరెడ్డి, మల్లంపల్లి జాక్ చైర్మెన్ గోల్కొండ రాజు పాల్గొన్నారు.

గుట్టలు మాయం..పర్యావరణం ఆగం





జోరుగా మొరం దందా..

కలెక్టర్‌కు తెలిపినా పట్టింపేది ?

మైనింగ్, పోలీస్, రెవెన్యూ శాఖలు నిర్వీర్యం..

రైతుల, ప్రజా సంఘాలు ఆరోపణ..

నవతెలంగాణ-చిట్యాల

పకృతి సంపద క్రమక్రమంగా మాయమై గుట్టలను సైతం తోడేళ్లలా తోడేస్తూ మింగేస్తున్న మొరం బకాసురులను పట్టించుకోని అధికార యంత్రాంగం జిల్లా కలెక్టర్కు చెప్పినప్పటికీ ఆగని మొరం దందా..? అక్రమ మొరం దందా అధికార పార్టీ నాయకుల అండదండలతో ఇష్టారాజ్యంగా కొనసాగుతోంది. ఇంత దర్జాగా మొరం దందా నడుస్తున్న అధికారులు అటువైపు చూడడం లేదు. చిట్యాల మండలంలోని శాంతినగర్ సమీపంలో ఉన్న గుట్టలను గత 4నెలల నుండి ఇష్టారాజ్యంగా అభివృద్ధి పేరిట తరలిస్తూ అక్రమ మొరం దందా అక్రమార్కులకు చేతినిండా డబ్బులు సంపాదించేందుకు అక్రమ వ్యాపారంగా అంచలంచెలుగా ఎదుగుతుంది. మండల కేంద్రానికి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ప్రధాన రోడ్డు ప్రక్కనే ఇంత తతంగం జరుగుతున్న అటువైపు చూడడంలో చర్యలు తీసుకోవడంలో అధికారులు రెవిన్యూ శాఖ మైనింగ్ పోలీస్ పూర్తిగా విఫలమయ్యారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. గతంలో పేదవాడు మొరం తెచ్చుకుంటే అక్రమ కేసులు బనాయించి ట్రాక్టర్లు జెసిపిలను పోలీస్‌స్టేషన్‌లో పెట్టే వారు మరి ఇప్పుడు ఏమైందిని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి పర్మిషన్లు లేకుండా అక్రమార్కులు తమ ఇష్టారాజ్యంగా సుమారు 10 నుంచి 15ట్రాక్టర్లు పెట్టి జెసిపితో తవ్వి అక్రమంగా మొరం తరలిస్తున్న అధికారులకు కనిపించడం లేదా అని ప్రజాసంఘ నాయకులు రైతులు ఆరోపిస్తున్నారు.ఈ విషయం సంబంధిత అధికారులను వివరణ కోరితే తమకు తెలియదని దాటవేస్తూ ఉన్నారు. ప్రకృతి సంపదగా ఉన్న గుట్టలను మింగుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవలసిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పట్ల ప్రజాసంఘాలు రైతులు ప్రజలు అధికారులపై తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే స్పందించి మొరం దందాకు అడ్డుకట్ట వేయకపోతే రానున్న తరాలకు ఇక్కడ గుట్టలు ఉండేవి ఒకప్పుడు అనే దుస్థితి ఏర్పడుతుందని ప్రజా సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

సీఎంతో మాట్లాడి గుడిసెవాసులకు పట్టాలిప్పిస్తాం

భగత్‌సింగ్ కాలనీ పేదలకు ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కేంద్రంలో భగత్‌సింగ్ కాలనీలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న నిరుపేదలకు ముఖ్యమంత్రితో మాట్లాడి పట్టాలు ఇచ్చేందుకు సహకరిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హామీ ఇచ్చారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సర్వే నంబర్ 280లో ఎర్ర చెరువులో సిపిఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని గత రెండేండ్లుగా నివాసం ఉంటున్న భగత్‌సింగ్‌కాలనీ ఆవిర్భావ వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావులతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్నారు.అంతకుముందు కాలనీకి చేరుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావుకు కాలనీవాసులు ఘనస్వాగతం పలికారు. భగత్‌సింగ్ కాలనీలో రూ.2 లక్షల రూపాయలతో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఏర్పాటు చేసిన బోరును స్విచ్ ఆన్ చేసి వారు ప్రారంభించారు. అనంతరం కాలనీ ఆవరణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అధ్యక్షత వహించగా కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావుతో హాజరై ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు మాట్లాడుతూ..ఎమ్మెల్యే సాంబశివరావు తను కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి భగత్‌సింగ్ కాలనీ విషయాలపై చర్చించి భగత్‌సింగ్ కాలనీవాసులకు హక్కు పత్రాలు ఇప్పించే విధంగా నా వంతుగా సహకరిస్తానని అన్నారు. భగత్‌సింగ్ కాలంలో నిరుపేద ,బిక్కి బీదలైన వారికి ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ప్రాధాన్యతను కల్పిస్తామన్నారు. ఎన్నికల ముందు సిపిఐ ఏఐటియుసి కొమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీటింగ్లో ఇచ్చిన మాట ప్రకారం ఓటు వేసి నన్ను గెలిపించినందుకు మీకు రుణపడి ఉంటాని గుడిసె వాసుల సమస్యలపై మౌలికమైన వసతులను తప్పకుండా నా వంతుగా ఏర్పాటు చేస్తానని అన్నారు. రాష్ట్రంలో సిపిఐ సహకారంతో రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని, అందులో భాగంగా భూపాలపల్లి నియోజకవర్గం నుండి కమ్యూనిస్టుల సపోర్టుతోనే ఎమ్మెల్యేగా గెలవడం జరిగిందని వివరించారు. మీరు నాపై నమ్మకం ఉంచి ఓటు వేసినందుకు మీకు పాలకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తానని, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, పనాసా ప్రసాద్ మామిడాల సమ్మిరెడ్డి, పైళ్ల శాంతి కుమార్, సొత్కు ప్రవీణ్ కుమార్, క్యాతగరాజు సతీష్, కొరిమి సుగుణ, సిపిఐ కౌన్సిలర్ నూకల భూలక్ష్మి చంద్రమౌళి, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, తోట రామచందర్, జి శ్రీనివాస్ ఆసిఫ్ పాషా, తాళ్ల పోషం భగత్ సింగ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఏం జరుగుతుంది..?

మత్తు పదార్థాలు తీసుకొని వైద్య విద్యార్థి హల్చల్

హాస్టల్ గది తలుపులు ధ్వంసం చేసిన వైనం

గుట్టుచప్పుడు కాకుండా కౌన్సెలింగ్ ఇచ్చిన పోలీసులు



నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వ మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థి మత్తు పదార్థాలు తీసుకొని హల్చల్ చేశాడు. హాస్టల్ గది తలుపులు ధ్వంసం చేసి అరుపులు కేకలు పెట్టడంతో గణపురం పోలీసులు మెడికల్ కాలేజీకి వెళ్లి కౌన్సెలిగ్ ఇచ్చిన సంఘటన గురువారం రాత్రి మెడికల్ కాలేజీలో చోటు చసుకుంది. గద్వేల్ జిల్లాకు చెందిన ఒక మెడికల్ విద్యార్థి తప్ప తాగి మత్తు పదార్థాలు సేవించి హాస్టల్‌లో వీరంగం సృష్టించాడు. దీంతో తోటి విద్యార్థులు ఒక గదిలో బంధించగా తాగిన మత్తు వదలకపోవడంతో కేకలు వేస్తూ తలుపులను ధ్వంసం చేశాడు. విషయం తెలుసుకున్న గణపురం పోలీసులు ఆ వైద్య విద్యార్థికి కౌన్సెలింగ్ ఇచ్చారు. మెడికల్ కాలేజీ విద్యార్థులు కొందరు మద్యం, మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నట్లు తెలిసింది. గతంలో మత్తు పదార్థాలు సేవించిన విద్యార్థులు కొందరిని ర్యాగింగ్ చేయగా గుట్టుచప్పుడు కాకుండా దానిని బయటికి రాకుండా ఆ విద్యార్థులను మందలించినట్లు సమాచారం.

ప్రిన్సిపాల్ నిర్లక్ష్యమే కారణం ?

ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చదువుతున్న వైద్య విద్యార్థులు పక్కదారి పడుతున్నారంటే దానికి ప్రిన్సిపాల్ నిర్లక్ష్యమే కారణంగా తెలుస్తుంది. మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థులను పట్టించుకోకపోవడం. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడమే కారణంగా తెలుస్తుంది. వైద్య విద్యార్థులపై నిఘా పెట్టకపోవడం విద్యార్థులు ఎటువైపు వెళ్తున్నారో పసికట్టకపోవడంతో విద్యార్థులు విచ్చలవిడిగా మత్తు పదార్థాలకు బానిసలై ఇలాంటి సంఘటనలు చేస్తున్నట్లు తెలుస్తుంది. విద్యార్థులు వారి కాలేజీ అయిపోయాక బయట విచ్చలవిడిగా తిరగడం లాంటివి చేస్తున్నట్లు తెలుస్తుంది.



అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం

-సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సూరవీడు వద్ద ఆందోళన

నవతెలంగాణ-వెంకటాపురం

కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా రోడ్డు నిర్మాణ పనులు చేపడుతూ రోడ్డుపైన తారు తొలగించిన కాంట్రాక్టర్ రోడ్డు పనులు చేయడంలో జాప్యం చేయడంతో శుక్రవారం సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో సూరవీడు గ్రామస్థులు సూరవీడు వద్ద భద్రాచలం-వెంకటాపురం ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ నిత్యం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి వచ్చే వందలాది ఇసుక లారీలతో రోడ్డుపై ప్రమాదస్థాయిలో గుంతలు ఏర్పడి రోడ్డుపై దుమ్ము, దూళితో ప్రయాణికులు నరకయాతన పడుతున్నారని అన్నారు. అయినప్పటికీ రోడ్లు భవనాల శాఖ ఇంజనీరింగ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే రోడ్డు పనులు పూర్తి చేసి లారీలను నిలిపేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమై మూడేండ్లు అవుతున్నా పూర్తికకాకపోవడం కాంట్రాక్టర్, అధికారుల పని తీరు ఎలా ఉందో అర్థమవుతుందని విమర్శించారు. రోడ్డు గుంతలమయం కావడంతో భద్రాచలం నుంచి వచ్చే ఆర్టీసీ బస్సు సర్వీసును పూర్తిస్థాయిలో నిలిపేశారని, దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పాటు రోడ్డు ఇరువైపులా ఉన్న పంటలను రైతులు ధుమ్ముధూళితో నష్టపోతున్నారని ఆరోపించారు. ఆందోళన విషయం తెలుసుకున్న ఆర్అండ్‌బీ ఏఈ అవినాష్ చేరుకుని నాయకులతో చర్చలు జరిపారు. ఇసుక లారీల వల్ల కలుగుతున్న ఇబ్బందులు టీఎస్ ఎండీసీ పిఓ దృష్టికి తీసుకువెళ్లారు. ఇసుక లారీలను రోడ్డు మరమ్మతులు పూర్తి అయ్యే వరకు ఇసుక లారీలు నిలుపుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శీను, పిఎసిఎస్ మండల ఉపాధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ, మండల కమిటీ సభ్యులు పరిషిక రాంబాబు, కాపుల వెంకటేశ్వర్లు, పండా శీను, కారం వెంకట నరసయ్య, బొగ్గుల వెంకటనారాయణ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటరు అవగాహన ర్యాలీని విజయవంతం చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు ఉదయం 10గంటలకు జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణం నుండి డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించే ఓటరు అవగాహన ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ర్యాలీలో భూపాలపల్లి ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్డిఓ, సహాయ ఎన్నికల అధికారులు , తహసీల్దార్లు పట్టణ ప్రజలు, విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ర్యాలీ అనంతరం ఐడిఓసి సమావేశపు హాలులో 11గంటలకు జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు.

జాతర విజయవంతానికి సమన్వయంతో కృషి చేయాలి

చిన్న జాతర అని చిన్నచూపు వద్దు

భక్తులకు అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం

మంత్రులు కొండా సురేఖ, సీతక్క



నవతెలంగాణ-ములుగు/తాడువాయి

ఫిబ్రవరి 12నుండి 15వరకు జరిగే మినీ మేడం జాతరపై సంబంధిత అధికారులు చిన్న చూపు చూడొద్దని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం మంత్రలు కొండా సురేఖ, సీతక్కలు మేడారంలోని సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు. అనంతరం రానున్న మేడారం సమక్క-సారలమ్మ చిన్న జాతరకు పురస్కరించుకొని ఐటిడిఏ గెస్ట్ హౌస్‌లో దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పీ శభరీష్, ఐటీడీఏ పిఓ చిత్రమిశ్రా, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్‌జాదవ్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ మినీ మేడం జాతరకు దాదాపు 40వేలమంది భక్తులు వచ్చే అవకాశముందని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.అన్ని శాఖల అధికారులు భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో నిమగ్నం కావాలని సూచించారు. ముఖ్యంగా పారిశుద్ధ్య పనులు, గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు, నిరంతరం విద్యుత్ సరఫరా, తాగునీరు సరఫరా చేయాలని సూచించారు.మహా జాతర సందర్భంగా జరిగిన చిన్నచిన్న సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, అసిస్టెంట్ కమిషనర్ సునీత, ఈ ఓ రాజేందర్, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గరావు, ఇంజనీరింగ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఐటిడిఎ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు గ్రాట్యుటీ విడుదల చేయాలి

టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షుడు చావ రవి



నవతెలంగాణ-చిట్యాల

పదవి విరమణ చెందిన ఉద్యోగులకు గత మార్చి నుండి గ్రాట్యుటీ, కమ్యుటేషన్ మొత్తాలను చెల్లించకపోవడం వల్ల పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే విడుదల చేయాలని టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మొగుళ్లపల్లి, చిట్యాల మండలాల్లోని వివిధ పాఠశాలను సందర్శించారు. అనంతరం చావ రవి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ రెండేండ్లుగా సెలవు జీతాలు, సప్లిమెంటరీ వేతనాలు, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్, పెన్షన్, టిఎస్ జిఎల్ఐ తదితర బిల్లులు విడుదల కాకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిపడిన నాలుగు వాయిదాల డీఏలు తక్షణమే ప్రకటించాలని, పీఆర్సీ నివేదికను తెప్పించి ఉద్యోగ సంఘాలతో చర్చించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిఓ 317 బాధితులకు న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాత విధానాన్ని కొనసాగించడం విచారకరమన్నారు. జీవో 317ను సవరించి బాధితులందరికీ న్యాయం చేయాలని రవి డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేయాలని, 2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, రాష్ట్రంలో అన్ని జిల్లాలకు డిఈఒ, అన్ని మండలాలకు ఎంఈవో పోస్టులను మంజూరు చేసి, రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత ఆరేళ్లలో ఆదర్శవంతమైన పనితీరు కనబరిచిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు.ఈ పర్యటనలో జిల్లా అధ్యక్షుడు నక్కా తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కుమారస్వామి, గ్లోరి రాణి, వెంకన్న, యుగేందర్, అనిల్, సదయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్లాటినం టీం తనిఖీ

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

మండలంలోని కొరికిషాల మోడల్ స్కూల్‌లో శుక్రవారం ప్లాటినం టీం సభ్యుల బృందం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధన, రిజిస్టర్ను పరిశీలించారు.పాఠశాల నిర్వహణపై ప్రిన్సిపాల్ రాకేష్‌ను అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో ప్లాటినం బృందం సభ్యులు కుమార్, దేవకి, కృష్ణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



అవినీతికి పాల్పడుతున్న జయదేవ్‌ను సస్పెండ్ చేయాలి

ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు సాదు రాకేష్

నవతెలంగాణ-ములుగు

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏసిజిఈ, జిల్లా సైన్స్ అధికారిగా పని చేస్తూ, పరీక్షల్లో చూచి రాతలను ప్రోత్సాహిస్తూ అక్రమంగా డిప్యూటేషన్లు, పదోన్నతులు ఇప్పిస్తూ అవినీతికి పాల్పడుతున్న అప్పని జయదేవ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు సాదు రాకేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా జిల్లా విద్యాశాఖా కార్యాలయాన్ని తన జేబు సంస్థగా భావిస్తూ లంచాలకు మరిగిన ఇతని అక్రమాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తాను పని చేయాల్సిన పాఠశాలలో విద్యార్థులు సబ్జెక్టు కొరతను ఎదుర్కొంటున్నను పాఠాలు చెప్పడం తనస్థాయి కాదన్నట్లు ప్రవర్తిస్తున్న జయదేవ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఇతని అక్రమాలను ప్రశ్నిస్తున్న సంఘాలను బ్లాక్ మెయిల్ చేస్తూ తన పబ్బం గడుపుకోవాలని ప్రయత్నించడం సిగ్గు చేటన్నారు. పరీక్షలు, పదోన్నతులు, డిప్యూటేషన్లు, బదిలీలలో దళారీ పాత్ర పోషిస్తూ, ఆర్థిక అరాచకత్వానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన జయదేవ్‌పై ఉన్నతాధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విద్యాశాఖలో అవినీతి అక్రమాలను అరికట్టకపోతే విద్యార్థి సంఘాల సంయుక్త కార్యాచరణతో భవిష్యత్తు పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గుగులోత్ రమేష్, ముష్రఫ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడి పిల్లలకు యూనిఫామ్స్ పంపిణీ

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

మండలకేంద్రంలోని అంగన్వాడి 2సెంటర్‌లోని పిల్లలకు శుక్రవారం యూనిఫామ్ పంపిణీ, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ సునీత, తహశీల్దార్ సునిత, ఎంపీడీవో హుస్సేన్ పాల్గొని ప్రీ స్కూల్ పిల్లలకు యూనిఫామ్ అందజేశారు.



ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రతిరోజు గర్భిణులు, బాలింతలు పిల్లలు అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారం తీసుకోవాలని, అర్హులైన వారందరూ అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలన్నారు. ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలకు ప్రీ స్కూల్ పిల్లలను పంపించాలని దానివల్ల శారీరకంగా మానసికంగా పిల్లలు ఎదుగుదల బాగుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ రజిత, మాధవి, అంగన్వాడీ టీచర్స్, ఆయా గర్భిణీలు బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
జనగామ
శనివారం | జనవరి 25, 2025 | www.navatelangana.com

క్రీడలతో నూతన ఉత్తేజం : ఎమ్మెల్యే కడియం



నవతెలంగాణ-జఫర్‌గడ్

క్రీడలు మానసిక ఉల్లాసనికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని, క్రీడాలతో నూతన ఉత్తేజం కలుగుతుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బజ్జూరి అశోక్ జ్ఞాపకార్థం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి శుక్రవారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్‌వేసి ఫైనల్‌మ్యాచ్‌ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. యువత చదువులోనే కాకుండా క్రీడల్లోనూ రాణించాలని, శారీరక, మానసిక ధృఢత్వాని పెంచుకోవాలని తెలిపారు. క్రిడలలో గెలుపు ఓవటములు సహజమని, గెలుపును స్ఫూర్తిగా తీసుకుని క్రీడలలో ముందుకు వెళ్లాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ స్పాన్సర్ బజ్జూరి మణికంత్ ,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

31లోపు రైతుభరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా పథకాన్ని కొత్తగా పాసుపుస్తకాలు పొందిన రైతులు ఈనెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని ఏఓ వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. జనవరి 1 వరకు కొత్తగా పట్టాదారు పాస్ బుక్ వచ్చిన రైతులు తమ దరఖాస్తు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ , పట్టాదారు పాసుపుస్తకం జత చేసి క్లస్టర్ ఏఈవోకు అందజేయాలన్నారు.

స్థాయిమరచి మాట్లాడితే సహించేది లేదు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నియోజక వర్గ ప్రజల అభ్యున్నతే పరమావధిగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై స్థాయి మరచి విమర్శలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం ఆపార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలు ఎమ్మెల్యేగా కడియం శ్రీహరిని ఆశీర్వదించి గెలిపించారని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజక వర్గం ప్రజల సమస్యలు అలాగే ఉన్నాయని గ్రహించి, ప్రజల నమ్మకం వమ్ము చేయొద్దని కేవలం కక్ష్యపూరితమైన వ్యాఖ్యలు తప్ప బీఆర్ఎస్ నాయకులు చేప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, నాయకులు చింత ఎల్లయ్య, సింగపురం వెంకటయ్య, నెలమంచ అజయ్ రెడ్డి, పల్లె రవీందర్, అంబటి కిషన్ రాజు, ఎలిషన్, అనిల్ కుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్లకు ఘన సన్మానం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రమాద రహితంగా బస్సులను నడిపిన ఆర్టీసీ డ్రైవర్లను శుక్రవారం స్థానిక డిపోలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్‌గౌడ్ ఘనంగా సన్మానించారు. దాదాపు 28 ఏళ్ల తన సర్వీస్‌లో ఎలాంటి ప్రమాదం జరగకుండా డ్రైవింగ్ చేసిన బూరుగు శ్రీనివాస్‌గౌడ్, పి.గురువయ్య,ఈ.కిషన్ తదితరులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ స్వాతి, సూపరింటెండెంట్ యాదమణిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను బోధిస్తారని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు వివరించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు గురుకుల పాఠశాలల్లో ప్రవేశాల గురించి ప్రత్యేక కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పిన్నమల్ల సాంబయ్య, గడిపె బాలయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, బావండ్లపల్లి చిరంజీవి, బొమ్మెర రవి, ఎడవల్లి విజయ, ముక్కెర సంపత్ కుమార్, ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో సంజయ్ ప్రతిభ

నవతెలంగాణ-పాలకుర్తి

జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో మండల కేంద్రానికి చెందిన సిద్ధార్థ విద్యాలయం విద్యార్థి మొదటి బహుమతి సాధించి ప్రతిభను కనబరిచారు. జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జనగామలో నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో పదవ తరగతి చదువుతున్న ఆర్.సంజయ్ ప్రథమ బహుమతిని సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ తెలిపారు. వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని సాధించిన సంజయ్ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సిద్ధార్థ విద్యాలయం యాజమాన్యాన్ని కలెక్టర్ అభినందించారు. సంజయ్ ని పాఠశాల కరస్పాండెంట్ ఊర్మిళతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

కార్యకర్త కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని చెరువును తండా గ్రామపంచాయతీ చెందిన కాంగ్రెస్ కార్యకర్త వాంకుడోత్ వెంకన్న అనారోగ్యానికి గురై మతి చెందగా శుక్రవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక అద్వర్యంలో ఆయన భౌతిక గాయంపై పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడంతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరువును తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు రవి మొండ్రాయి గ్రామపంచాడు మచ్చ వెంకన్న తో పటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

27న ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై రైతు దీక్ష

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తుల పేరిట కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన మోసపూరితమైనదని జిల్లా స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో నాయకులు తాటికొండ సురేష్ కుమార్, చల్లా చందర్ రెడ్డి, గణేష్, మల్లేష్, చిట్టి బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ కోరారు. శుక్రవారం పాలకుర్తిలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ భవన్‌లో సీపీఐ(ఎం) సమావేశం నిర్వహించి అనంతరం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ నిత్యం పేదప్రజల పక్షాన పోరాడుతున్న పార్టీ సీపీఐ(ఎం)అన్నారు. విద్యార్థి, యువజన, మహిళ, వృత్తిదారుల, వ్యవసాయ కూలీలు, రైతులు, అసంఘటిత రంగ కార్మికుల, మధ్యతరగతి ఉద్యోగులు, మైనార్టీలు అన్ని రంగాల ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలకు సారాద్యం వహించి నిఖార్సు గా పోరాడుతున్న పార్టీ సీపీఐ(ఎం) అని తెలిపారు. ఈ సభలకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎంపీ బృందాకారత్, బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మాదార్, బెల్లి సంపత్, ముస్కు ఇంద్రారెడ్డి, బి . వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మార్పులు చేర్పుల కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం వచ్చిన రైతులు, ఇంతకు ముందే పాసు పుస్తకం కలిగి రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోని, బ్యాంకు ఖాతా వివరాల్లో మార్పులు చేర్పులు చేసుకోవాలనుకునే రైతులు ఈ నెల 31లోగా వ్యవసాయ విస్తరణాధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం తెలిపారు. ఇందుకు పట్టాదారు పాసు పుస్తకం (లేదా) డిజిటల్ సంతకం అయిన జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు సేవింగ్స్ ఖాతా జిరాక్స్, పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫార్మ్, సంబంధిత ఈ పత్రాలను క్లస్టర్ అధికారి అయిన వ్యవసాయ విస్తరణాధికారికి సమర్పించాలని కోరారు.

గతంలో పట్టాదారు పాసుపుస్తకం కలిగి రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోని రైతులు కూడా దరఖాస్తు చేసుకోగలరని వెల్లడించారు.

దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-జనగామ

ప్రజాపాలన గ్రామ,వార్డుసభల అభ్యంతరాల దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో జరుగుతోన్న ప్రజాపాలన గ్రామ, వార్డుసభల్లో వచ్చిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే పరిశీలన అభ్యంతరాల దరఖాస్తుల వివరాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ నమోదువిధానాన్ని నిశితంగా పరిశీలించి, సూచనలు చేశారు. దరఖాస్తులోనివివరాలను ఖచ్చితత్వంతో తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆపరేటర్‌లకు సూచించారు. అనంతరం స్థానిక మండల రిసోర్స్ కేంద్రంలో ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటు హక్కు ప్రాముఖ్యతపై మండల స్థాయిలో విద్యార్థులకు నిర్వహిస్తోన్న వ్యాస రచన, ఉపన్యాస పోటీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యవేక్షణలో జెడ్పీ సీఈఓ మాధురీ షా, ఎంపిడిఓ హరికష్ణ, ఎంపీఓ సంపత్ కుమార్, తహసీల్దార్ హుస్సేన్, ఎంఈఓ రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆడపిల్లలు భారం కాదు... భవితకు సోపానం : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఆడపిల్లలు భారం కాదని, భవితకు సోపానమని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం, బేటీ బచావో-బేటీ పడావో పదేళ్ల పూర్తిచేసుకున్న సందర్భంగా ఘనం గా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ రాజ మహేంద్రనాయక్‌తో కలిసి కలెక్టర్ పాల్గొని,జ్యోతి ప్రజ్వలనచేసి, మిషన్‌శక్తి-సామర్థ్య పోస్టర్లను ఆవిష్కరించి, జాతీయ బాలికా దినోత్సవ నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రథమంగా జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బాలికలు నిత్యం ఎదుర్కొనే సమస్యలను అధిగమించి, జీవితంలో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లటమే ఈ కార్యక్రమ ముఖ్యఉద్దేశమని పేర్కొన్నారు. భ్రూణ హత్యల నిర్మూలనకు పుట్టిన ఆడబిడ్డకు రక్షణ కల్పించేందుకు పీసీపీఎన్డీటీ యాక్ట్ ఉందని, ఎవరైనా సరే లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తూ బాలికల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఆడపిల్లకు మెరుగైన విద్యను అందించటం కోసం కేజీబీవీలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహిళా ఉపాధ్యాయులు కనిపెట్టుకొని ఉంటున్నారన్నారు. అదేవిధంగా బాలికల రక్షణార్థం బాలకార్మిక చట్టం, పోక్సో యాక్ట్, బాల్య వివాహాల నిషేధ చట్టం, వరకట్న నిషేధచట్టం, గృహహింస చట్టం ఉందని, ఒకవేళ ఎవరైనా ఈ చట్టాలను అతిక్రమిస్తే జామీను లేకుండా క్రిమినల్ కేసులు నమోదవుతాయని, పని ప్రదేశంలో మహిళలు లైగింక వేధింపులకు గురికాకుండా మహిళా సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా పనిచేసే చోట మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఏదైనా సమస్య ఉంటే 1098 సహాయక నంబర్ లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు బాలలను, బాలికలను సమనత్వంతో చూడాలని, ఆడపిల్లల చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ మాన్పించవద్దని, వారికి ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించి, గొప్ప స్థానంలో నిలబెట్టాలని కోరారు.

వ్యాస రచన, ఆటల పోటీలు, తదితరాల్లో పాల్గొని, గెలిచిన విద్యార్థినులకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శనలు, పాడిన పాటలు, పద్యాలు, ఇచ్చిన సందేశాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఆర్డీఏ వసంత, డీఈఓ రమేష్, జీసీడీఓ గౌసియా బేగం, డీసీపీఓ రవికాంత్, రవి కుమార్ సీడీపీఓలు రమాదేవి, సత్యవతి, ఐసీడీఎస్ సూపర్వైజర్‌లు, పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమించైనా అండర్‌పాస్ బ్రిడ్జిని సాధించుకుంటాం

- దీక్షలను ప్రారంభించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

అడ్డంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి రింగురోడ్డు పై అండర్ ప్రాస్ బిర్జిని ఉద్యమించైన సాధించుకుంటామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్‌హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్ పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం ఆయా గ్రామాలతో పాటు ఇందిరమ్మ మూడో విడత కాలనీల ప్రజలు దీక్షలను చేపట్టారు.ఈ దీక్షలను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకారెడ్డి ప్రారంభించారు. దీక్షలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు బూడిది ప్రశాంత్, శాఖ కార్యదర్శిలు ధరావత్ మహేందర్, బూడిద అంజమ్మ లింగాల సుగుణ, బిట్ల లక్ష్మి అన్నపూర్ణ, విజయ, రమేష్, శోభ, శిరీష, ఏసు సుమన్‌లు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాన్ని అండర్‌పాస్ బ్రిడ్జిని నిర్మించాలని ప్రజలు వివిధ రూపాల్లో కోరినప్పటికీని ప్రభుత్వం నుండి స్పందన లేదన్నారు. అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించకపోతేకాలనీ, గ్రామాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉందన్నారు. ఈ విషయం ఇప్పటికే ఉన్నత అధికారులు, రాజకీయ పార్టీల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం వివిధ రాజకీయ పార్టీలతో పాటు ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం చేయాలన్నారు. ఈ రిలే నిరాహార దీక్ష తోటి ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్దఎత్తున ఆందోళన, పోరాటాలు కు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, భూక్య చందు నాయక్, సుంచు విజయేందర్, ఎండి.అజారుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బొట్ల శ్రావణ్, మంగ బీరయ్య, వసంత, నీలిమ, మమత, అనిత, ఉపేంద్ర, పద్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

- మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి
- ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి.షబానా డిమాండ్



నవతెలంగాణ-జఫర్‌గడ్

దేశంలో జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలపై నిత్యం దాడులు హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ఐద్వా జిల్లాకార్యదర్శి ఎండి.షబానా అన్నారు. శుక్రవారం మండలంలోని తమ్మడపల్లి(జి), మండల కేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను నివారించడంలో మహిళా చట్టాలను ప్రజల్లో అవగాహన కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్న కారణంగానే మహిళలపై ప్రతీ 10సెకండ్లకు ఒకసారి పసిబిడ్డ నుండి పండు ముసలి వరకు నిత్యం దాడులకు గురవుతున్నారన్నారు. మహిళలకు రక్షణగా అనేక చట్టాలు ఉన్న వాటిని సక్రమంగా అమలు చేయకపోవడంఅదేవిధంగా శిక్షలను కఠినతరం చేయ కపోవడం వలన రోజురోజుకు మహిళలపై అగైత్యాలు ఎక్కువవుతున్నాయన్నారు. మహిళలకు రక్షణగా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లాలో మాజీ సైనికుడు తన భార్య భార్యను అతి క్రూరంగా హత్య చేయడం పట్ల మహిళా లోకం ఆగ్రహం వ్యక్తం చేస్తుందన్నారు. అలాంటి వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఇప్పటికైనా మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేసి మహిళలకు రక్షణగా ప్రభుత్వాలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాపర్తి రజిత జిల్లా కమిటీ సభ్యురాలు చిలుకాని స్వరూప ,కొంత పద్మ, కందుల రాజమ్మ, కొంతం స్వరూప, చిలుకాని కవిత, రాపర్తి వీరలక్ష్మి, అమ్మటి మల్లమ్మ రాపర్తి ఎల్లమ్మ ,కందుల యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అనర్హులకు సంక్షేమ పథకాలు మంజూరుకావు : డీపీవో



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ప్రజాపాలనలో ధరఖాస్తు చేసుకున్న వారిలో అనర్హులు ఎవరైతే ఉంటారో.. ప్రభుత్వ పథకాలు ఎట్టి పరిస్థితుల్లో అలాంటి వారికి రావని డీపీఓ, ప్రజాపాలన ప్రత్యేకాధికారి స్వరూపా రాణి అన్నారు. శుక్రవారం మండలంలోని శివునిపల్లి గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రక్రియ నిరంతర ప్రక్రియని అన్నారు. రైతు భరోసా, ఇందిర ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల గురించి వివరించారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అమలులో ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాల అమలు నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపథకాలకుసంబంధించిన లబ్ధిదారులకు ఈనెల 26 నుండి అమలు పరచడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతుభరోసా అందించడం జరుగుతుందని తెలిపారు. భూములు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించడం జరుగుతుందని, ఉపాధి జాబ్ కార్డు కలిగి ఉండి, 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజులపాటు పనులు చేసి ఉండాలని తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కొరకు గత ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న వారికి, కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకోవడం కోసం, గతంలో దరఖాస్తుచేసుకోని వారు ప్రస్తుత గ్రామసభల్లో ఏర్పాటు చేసిన కౌంటర్‌లలో దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. ఇందిరమ్మఇండ్ల కొరకు ఇండ్లస్థలాలు ఉండి పక్క ఇళ్లు లేని నిరుపేదలు, ఇళ్ల స్థలాలు ఉండి పక్క ఇళ్లు లేని వారికి గ్రామసభ ఆమోదం మేరకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్నవారికే ఇండ్లు వచ్చినట్లు జాబితాలో ఉన్నాయని అధికారులు చేసిన తప్పిదాల కారణమేనని సమావేశంలో ప్రజలు చేసిన అల్లర్లలో గందరగోళం ఏర్పడింది. తదనంతరం డీపీఓ వివరించి చెప్పడంతో జాబితాలో పేరు లేనివారు మరోమారు దరఖాస్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి పాపయ్య, ఎంపీడీఓ రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్, ఆర్ఐ సతీష్, ఏపీఓ ప్రేమయ్య వ్యవసాయ విస్తరణ అధికారి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం



నవతెలంగాణ-జనగామ

ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే ప్రతి ఒక్కరూ తరచుగా రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలని జనగామ డ్రగ్ ఇన్స్పెక్టర్ ఏ.బాలకష్ణ అన్నారు. ఆల్‌ఇండియా కెమిస్ట్అండ్‌డ్రగిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్నాథ్ లక్ష్మీబాయిసకారామ్ షిండే 75వ జన్మదినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వప్న ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ను ఆయన ఈ రోజు ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలష్ణ మాట్లాడుతూ రక్తదాతలను ఆయన అభినందించారు రక్తదానం చేయడం వల్ల శరీరంలోని శుద్ధి జరిగి ఆరోగ్యవంతంగా ఉంటామని, యువకులలో ఉన్న అపోహలు తొలగించుకోవాలని ఆయన సూచించారు. కెమిస్ట్ అసోసియేషన్ కార్య నిర్వహకులచే మొదలైన ఈశిబిరంలో 88 యూనిట్ల రక్తదానం చేసినట్లు రక్త నిధి అధికారి డాక్టర్ పి.కరుణాకర్ రాజు తెలిపారు. రెడ్‌క్రాస్,లయన్స్‌క్లబ్‌ల ప్రతినిధులు, ఐఎంఏ వైద్యులు పాల్గొన్న ఈ శిబరంలో వైద్య ప్రముఖులు డాక్టర్ పి సుగుణాకర్ రాజు, ఐఎంఏ జనగామ అధ్యక్షులు జే.బాలాజీ, రక్త నిధి సహాయ వైద్యాధికారి పేర్వారం దివ్య , రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా కార్యదర్శి కన్న పరశురాములు, కెమిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మెరుగు దేవరాజ్, కార్యదర్శి యాంసాని క్రిష్ణ, కోశాధికారి దోర్నాల వెంకటేశ్వర్లు, కెమిస్ట్ అసోసియేషన్ జనగామ పట్టణ కమిటీ అధ్యక్షుడు బి.అంజనేయులు, కార్యదర్శి బుక్క బాల భరద్వాజ్, కోశాధికారి కొలుపుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

20 డిస్క్ బెంచీలు, వాటర్ ప్యూరిఫైర్ వితరణ



నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలోని ఎంపీపీఎస్ రైల్వేస్టేషన్ రోడ్డులోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం శుక్రవారం ఐడిబిఐ జనగామ శాఖ ఆధ్వర్యంలో 20డిస్క్‌బెంచీలు, ఒక వాటర్ ప్యూరిఫైర్‌ను జిల్లా విద్యాధికారి రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సౌకర్యం కోసం మౌళిక అవసరాలు తీర్చేందుకు డిస్క్‌బెంచీలు, ఒక వాటర్ ప్యూరిఫైర్ అందజేయడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ఐడిబిఐ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ శ్రీనివాస్, ఎంఈఓ రాజేందర్, ఐడిబిఐ బ్రాంచ్‌మేనేజర్ రమేష్, ఐడిబిఐ బ్యాంక్ సిబ్బంది, కాంప్లెక్స్ ఇంచార్జ్ హెచ్‌ఎం నరసింహారెడ్డి, యాదగిరి, సతీష్ బాబు, మాధవిలు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ నమోదు అతిజాగ్రత్తగా చేయాలి

- అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రజాపాలన అర్హుల జాబితాను ఆన్‌లైన్ నమోదు అతిజాగ్రత్తగా నమోదు చేయాలని, ఆప్రక్రియ ఎంతో కీలకమని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో కొనసాగుతున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే పరిశీలన అభ్యంతరాల దరఖాస్తుల ఆన్ లైన్ నమోదుతీరును ఆయన పరిశీలించారు. గ్రామసభలల్లో వచ్చిన ప్రతీ దరఖాస్తు వివరాలను తప్పకుండా నమోదు చేయాలని, అర్హులకు ఈసంక్షేమ పథకాలను అందించేందుకు గదోహదపడతాయని అన్నారు. ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వివరాలను సంక్షిప్తం చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను త్వరితగతిన సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ విజయశ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

28న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టర్‌కార్యాలయంలోని జిల్లాఉపాధి కల్పన కార్యాలయంలో హైదరాబాద్‌కు చెందిన జ్యోతి ఎంటర్‌ప్రైజెస్, ఇన్‌స్టాల్ ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్యూరిఫైయర్స్/ మెయింటెనెన్స్ కు సంబంధించి ప్రైవేట్ సెక్టార్ లో 20 పోస్టులకు జాబు మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.మల్లయ్య శుక్రవారం తెలిపారు. ఈనెల 28న మంగళవారం ఉదయం 10:30 గంటలకు పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ పాసైన వారు, 18 నుంచి 35 ఏళ్లలోపు యువకులు ఈ జాబ్‌మేళాలో పాల్గొనాలన్నారు. ఎంపికైనవారికి రూ.18 వేలు నుంచి రూ.20వేలవేతనం అందిస్తారని అర్హత కలిగిన వారు తమ బయోడేటా లేదా రెస్యూమ్‌లతోపాటు విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ లతో కలెక్టరేట్‌లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, ఎస్-8, కాన్ఫరెన్స్ హాల్‌లో హాజరు కావాలని, 7995430401,9502816498లో సంప్రదించాలన్నారు.

పీఎం విశ్వకర్మ పథకం సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

చేతివృత్తుల వారందరిలో కళా నైపుణ్యంతో పాటు కాలానుగుణంగా వారి ఉత్పత్తులు వాటి ప్రత్యేకతలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపచేయడం కోసం, 18 కులవృత్తుల వారి జీవితంలో వెలుగు నింపడమే పీ ఎమ్ విశ్వకర్మ పథకం ముఖ్య ఉద్దేశమని జిల్లా వెనుకబడిన తరగతుల అభివద్ధి అధికారి రవీందర్ శుక్రవారం తెలిపారు. పథకం అమలు కోసం కేంద్ర ప్రభుత్వం 13వేల కోట్ల రూపాయలు కేటాయించిందని, పీఎంవిశ్వకర్మ పథకం ఐదేళ్లపాటు అమలులో ఉంటుందన్నారు. కళాకారులందరు మీ దగ్గరలో ఉన్న డిజిటల్ సేవ కేంద్రంలోఉచితంగాఆధార్‌కార్డుతో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

రైతు రుణమాఫీ పూర్తి చేయాలి

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ.రాజయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడం కోసం రైతులకు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతు దీక్షా కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుబంధు ఎకరాకు రూ.15వేలు ఇస్తానని రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుబంధు రుణమాఫీ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలనలో ప్రజలను సమస్యలను తెలుపకుండా పోలీసులను అడ్డుపెడుతున్నారని తెలిపారు.హామీలన్నీ అమలు చేసేంతవరకు ప్రజలతో కలిసి ఉద్యమాలు నిర్వహిస్తా మని హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీ టికెట్ మీద గెలిచిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంటనే ఆయన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ మండల ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, నాయకులు కడారి శంకర్, పెంత ల రాజ్ కుమార్, మారపెల్లి కర్ణాకర్, నాయి నరేష్‌గౌడ్, ధనుంజయ్, వరుణ్, శ్రీనివాస్, రమేష్, సోమిరెడ్డి, కొత్వాల్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీధర్ పాల్గొన్నారు.

గురుకులాల్లో చేరి విజేతలుగా నిలవాలి : ఆర్డీఓ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ప్రభుత్వ గురుకులాల్లో చేరండి, విద్యావంతులై విజేతలుగా నిలవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ డీఎస్.వెంకన్న అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదే శానుసారం శుక్రవారం తన కార్యాలయంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 12 ప్రభుత్వ గురుకులాలు ఉన్నాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, జనరల్ గురుకులాల విద్యకై 5వ తరగతి ప్రవేశాలు గురుకులాల్లో 6 నుండి 9వ తరగతివరకు, టీజీఎస్ డబ్లుఈఐఎస్ గౌలిదొడ్డి, అలుగునూరు సీఓఈలలో 9వతరగతి ప్రవేశాలు, టిజిటిడబ్ల్యూఆర్ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈ లలో 8వ తరగతి ప్రవేశాలు, టీజీఎస్ డబ్లుఆర్ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్‌ఆర్ట్స్ స్కూల్‌లో 6వతరగతి ప్రవేశాలు కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఇంగ్లీష్ మీడియంలో ఉంటుందని చెప్పారు. దరఖాస్తుదారులు **https://tgcet.cgg.gov.in** ద్వారా ఆన్లైన్లో మాత్రమే సమర్పించాలని చెప్పారు. ఫిబ్రవరి 1 చివరి తేది అని, 23న ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు కులం, ఆదాయం సర్టిఫికెట్, ఆధార్ కార్డు నెంబర్లు, బర్త్ సర్టిఫికేట్, విద్యార్థి ఫోటోతో మీసేవాలో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

ఏదేని ఇతర వివరాల కోసం 9704550190, 9704550186 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీసీఓ శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ క్రాంతికలామూర్తి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
శనివారం జనవరి 25, 2025 www.navatelangana.com

పార్టీలకతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి..



నవతెలంగాణ-గార్ల:

రాజకీయ పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతిలు అధికారులను కోరారు.అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్ల కు తలొగ్గ కుండా క్షేత్ర స్థాయిలో సర్వేలు చేపట్టి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గార్ల, పినిరెడ్డిగూడెం, గోపాలపురం గ్రామాలలో శుక్రవారం జరిగిన ప్రజాపాలనలో సంబంధిత అధికారులకు వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం)నాయకులు వి.వెంకటేశ్వర్లు, ఎం.నాగమణి, ఐ.గోవింద్, బి.ఉపేందర్‌రెడ్డి, జి.వీరభద్రం, వి.కొండయ్య, ఎస్ నాగరాజు, లక్ష్మీ తదితరులు ఉన్నారు.

రసాభాసగా గ్రామసభలు..!



నవతెలంగాణ-మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలో ఇందిరమ్మ గ్రామ సభలు రసభాసాగా మారాయి. శుక్రవారం రాంపురం, చింతల గడ్డతండా, పురుషోత్తమయగూడెం, నీలికుర్తి, లక్ష్మా తండా, బుర్కితండా, ఉల్లెపల్లి, రూప్సింగ్ తండా, రేక్యతండా, ధరావత్ తండాల్లో గ్రామసభలు జరిగాయి. పురుషోత్తమయగూడెం, ధరావత్ తండాలలో జరిగిన సభలు రసభాసాగాగందరగోళంగా మారాయి. అధికారులు ఇందిరమ్మ గ్రామసభలు సందేశం ఇవ్వకముందే లబ్ధిదారులు అధికారులను చదవనీయకుండా అడ్డగించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో అందరికీ భూములు ఉన్న వారికే కేటాయించారని గ్రామస్తులు అధికారులపై మండిపడుతూ గందరగోళం చేశారు. అట్లాగే ధారావత్ తండాలో పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారుల ఆన్‌లైన్‌పేర్లు చదువుతుండగా తండవాసులు లిస్టులో ఉన్న పేర్లపై అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. మిగతా గ్రామాలలో అక్కడక్కడ లబ్ధిదారులు ఆందోళనకు గురైనట్లు తెలిపారు. ధరావత్ తండాలో ఎంపీడీవో పి.విజయ, పురుషోత్తమాయగూడెం గ్రామసభలకు తహసీల్దార్ డి.సైదులు హాజరై ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు. ఈకార్యక్రమాల్లోస్పెషల్ ఆఫీసర్లు తాసిల్దార్ డి.సైదులు, ఎంపీడీవో పి.విజయ, ఎంపీవో సోమ్లా నాయక్, శశిధర్, నరేంద్రబాబు, రాకేష్, ప్రదీప్, సుగుణాకర్, అజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు బి.అజయ్, అనురాధ, శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, ఎండీ ఆస్రా, ఉమేష్, నజియాతోపాటు అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ, రెవెన్యూ, ఈజీఎస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

గ్రామసభలో అర్హులనుఎంపిక చేయాలి

- మొదటి విడత జాబితా ప్రకటించాలి
- తెలంగాణ గిరిజన సంఘం కిషన్ నాయక్ డిమాండ్



నవతెలంగాణ-కురవి

బలపాల లింగ్యతండాలో మంగళవారం ప్రారంభమైన గ్రామసభలో నాలుగు పథకాలకు సంబంధించిన అర్హులను గుర్తిస్తామని ప్రభుత్వం చెబుతూ నిర్వహిస్తున్న సభలో అందుకు విరుద్ధంగా లబ్ధిదారుల నుండి దరఖాస్తు తీసుకోవడం తప్ప ప్రభుత్వం ఆశించినట్లుగా లబ్ధిదారుల ఎంపిక జరగటం లేదని, సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చివరి చేసుకోవడం నిరంతరం ప్రక్రియ అని అధికారులు అంటుంటే, ప్రజలు కూడా లబ్ధిదారులను గుర్తించడం నిరంతరం ప్రక్రియ అంటూ కాలయాపన చేయడమేనా అని గిరిజన సంఘం నాయకులు కిషన్ నాయక్ అన్నారు. గత సంవత్సర కాలం నుండి, జనవరి 26వ తేదీ నుండి లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తామని మంత్రులు ప్రస్తావించినప్పటికీ, పంచాయతీ కార్యదర్శుల ద్వారా, సర్వే చేయించి, లబ్ధిదారులకు జనవరి 26 తేదీ నుండి, లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని, అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలను మంజూరు చేస్తామని చెప్పి, అమలు చేయకుండా, గ్రామ సభలు పెట్టి గ్రామసభలలో మరల దరఖాస్తులు తీసుకోవడం, కాలయాపనే అవుతుందన్నారు. ఈసందర్భంగా గ్రామ సభకు వచ్చిన ప్రత్యేక అధికారి, కురవి ఎమ్మార్వో సునీల్‌రెడ్డి కి గిరిజన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం వినతి పత్రంపై స్పందించిన అధికారి, అర్హులైన పేదలకు, తప్పనిసరిగా న్యాయం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు, దేవానాయక్, బాబూలాల్, స్వామి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రామసభ

- లబ్ధిదారుల పేర్లను వెల్లడించిన అధికారులు
- అర్హులందరికీ సంక్షేమ పథకాల వర్తింపు



నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి సోమన్న ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీవో రజినిలు తెలిఆపరు. ఈ సందర్భంగా శుక్రవారం ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ రైతు ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డు పేర్లు, చేర్పులు వంటి వివరాలను సభకు వినిపించారు. ఈకార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రావుల రాంరెడ్డి గ్రామసభ అనంతరం మాట్లాడారు. ఇందిరమ్మ పాలనలో అర్హులందరికీ తప్పకుండా సంక్షేమ పథకాలు దక్కనున్నాయని భరోసా కల్పించారు.

- మునుపెన్నడూ లేని విధంగా గ్రామసభ నిర్వహణ

మండల కేంద్రంలో గ్రామ సభ అంటే ఒకప్పుడు హడల్.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నేడు గ్రామ సభ సజావుగా, ప్రశాంతంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఒకరిద్దరు తమ పేరు జాబితాలో లేదని తెలుపగా అధికారుల సమాధానంతో తృప్తి చెందారు. దీంతో మండల కేంద్రంలోని గ్రామసభ పూర్తిగా విజయవంతమైంది. ఈకార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, ఆర్ఐ వెంకన్న, టీఏ వీరేష్, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, సీనియర్ నాయకులు దొంగారి నర్సయ్య, నీలం శంకరయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఛాట్ల రామచంద్రు, మద్దెల రమేష్, జంపాల శ్రీనివాస్, ఎల్లమ్మ, నాయకులు ఉప్పలయ్య సాగర్, అధికారుల, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు, అండగా ఉంటా

- మాజీ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పెద్దవంగర:



కార్యకర్తలు అధైర్యపడొద్దని, ఆపదలో వారికి అన్ని విధాల అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన బండి బుచ్చమ్మ (68) వృద్ధాప్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ఏఎంసీ మాజీ చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహా రెడ్డి, సీనియర్ నాయకులు పాలకుర్తి యాదగిరి రావు, శ్రీరాం సుధీర్, మాజీ సర్పంచ్ చింతల భాస్కర్‌రావు, మండల నాయకులు శ్రీరాం సంజయ్ కుమార్, కనుకుంట్ల వెంకన్న తదితరులు ఉన్నారు.

తుడుందెబ్బ జిల్లా కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కొత్తగూడ

హన్మకొండ గిరిజనభవన్ లో ఉమ్మడి వరంగల్ తుడుందెబ్బ మహాసభ లో మహబూబాబాద్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొత్తగూడ మండలం మోకాళ్ళపల్లి గ్రామానికి చెందిన కుంజ నర్సింగరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గంగారం మండలం చింతగూడెం గ్రామానికి చెందిన పులసం మునేష్, బయ్యారం మండల కేంద్రానికి చెందిన తాటి జనార్దన్‌లు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ, రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు
- నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసి చూపిస్తా..
- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం, బేరువాడ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం అమలు చేయనున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల జనవరి 26 నుండి రాష్ట్రంలో పేద ప్రజల కొరకు నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేయాలనే ఉద్దేశంతో గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందనిన్నారు. రేషన్ కార్డు లేనివారికి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా కింద రైతుకు పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి రూ.12వేల ఆర్థికసాయం అందించడంతో పాటు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. ఈనాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. లిస్టులో పేర్లు రాలేదని ఎవరు ఆందోళన చెందవద్దని, దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారి పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా ఈపథకాల అమలు జరుగుతుందని, నిరుపేదలపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.ఏడు లక్షల కోట్ల అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటునే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. కావాలనే కొంతమంది ప్రభుత్వం పైన తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వాటిని ప్రజలు నమ్మొద్దన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ధన్నసరి పీఏసీఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, డీసీసీ ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి, మాజీసర్పంచ్ సాంబయ్య, జూకంటి కుమారస్వామి మాజీ పీఏసీఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన



- పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉద్యమ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు కోసం శుక్రవారం మహబూబాబాద్‌లో కురవి గేటు వద్ద ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావులు పాల్గొన్నారు. ఈకార్యక్రమన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజన పోరాట యోధుడడని, ఆధిపత్య అగ్రకుల పాలకులు బహుజనులను అణగదొక్కుతున్న 17వ శతాబ్దంలోనే స్వీయ సైన్యంతో దక్కన్‌పై బహుజనుల సంక్షేమ బాధ్యత తీసుకొని తొలి బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడు, తొలి బహుజన రాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, మహాత్మా జ్యోతిరావు పూలే కంటే ముందే సామాజిక న్యాయం అమలు చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడన్నారు. ఇలాంటి ధీరుని విగ్రహం నిర్మించడం స్ఫూర్తి దాయకంగా భావిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ముఖ్య నాయకులు మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న, , సుర్దపు సోమయ్య , అజయ్ సారథి వార్డు కౌన్సిలర్‌లు బండి ఇందిర, వెంకన్న, పోతరాజు మార్నేని రఘు, సమ్మటి వెంకన్న గౌడ్, జర్రిపోతుల వెంకన్న, గునిగంటి కమలాకర్‌లు పాల్గొన్నారు.

వసతి గృహాల సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు
- విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు వినతి



నవతెలంగాణ-కురవి

మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలికల, ఆశ్రమ పాఠశాల బాలికల వసతిగృహాల సమస్యలను పరిష్కరించాలని, బస్టాండ్‌లో సీసీ రోడ్లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్‌కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ కురవి మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్ నూతన భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కనీసం వారు ఉండే అద్దే భవనం కూడా శిథిలా వ్యవస్థలో ఉండి కూలిపోయే పరిస్థితిలో ఉందని, తక్షణమే వేరొక అద్దె భవనానికి మార్చాలని. అదేవిధంగా ఆశ్రమ పాఠశాల బాలికల గది గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నూతన భవనం నిర్మించారని, కనీసం ఆభవనానికి మరుగుదొడ్లు, కరెంటు సౌకర్యం కూడా లేక అది మధ్యలోనే ఆపేశారని, ఇప్పుడు మందుబాబులకి అడ్డాలా మారిందన్నారు. ఎస్సీ బాలికల, ఆశ్రమ పాఠశాల బాలికల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, బస్టాండ్ లోని సీసీ రోడ్లు కనీస సౌకర్యాలు మరుగుదొడ్లు, మంచినీరు ఏర్పాటు చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సమస్యలతో కూడిన వినతి పత్రం అందచేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్షులు కొలిపాక వీరేందర్ నాయకులు వాసు, భిక్షపతి, రోహిత్, యశ్వంత్, గణేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆందోళన చెందవద్దు..

- అర్హులకే సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-పెద్దవంగర:

ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, అర్హులకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపడుతున్న సంక్షేమ పథకాలను అందిస్తామని ఎంపీడీవో వేణుమాధవ్, తహశీల్దార్ వీరగంటి మహేందర్, మండల వ్యవసాయాధికారి గుగులోత్ స్వామి నాయక్, ఏఈఈ రమ్యలు అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో వారు పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీఒక్కరికి చేరేలా అన్ని శాఖల అధికారులు సమష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా ప్రతిఅధికారి తన పాత్రను జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించాలన్నారు. సృజనాత్మక ఆలోచనలతో, టెక్నాలజీని సమర్థంగా ఉపయోగించి వేగంగా, నాణ్యతతో ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న సేవలు దైవ కార్యమని, అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో అన్ని శాఖల సంబంధించిత అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు



నవతెలంగాణ-గార్ల:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల అమలు నిరంతరం ప్రక్రియ ఉంటుందని అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఎంపీడీవో మంగమ్మ, ఎవో కె.రామారావులు అన్నారు. మండలంలో గార్ల, గోపాలపురం, పినిరెడ్డిగూడెం గ్రామాలలో ఆయా పంచాయితీలలో శుక్రవారం జరిగిన ప్రజాపాలన గ్రామా సభలలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా అధికారులు గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాలకు సంబంధించిన జాబితాను ప్రజలకు చదివి వినిపించారు. అనంతరం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ ప్రజలందరికీ అందించడం కోసమే ఈగ్రామ సభలు నిర్వహిస్తున్నారని, ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఎ.కిషన్ నాయక్, సరస్వతి, లలిత, రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

- పేర్లు రాలేదని అందోళన

శుక్రవారం అయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జరిగిన గ్రామ సభలలో అధికారులు పేర్లు చదివి వినిపించిన వెంటనే తమ పేర్లు జాబితాలో లేవని పలువురు దరఖాస్తుదారులు, ప్రజలు గ్రామసభలలో సంబంధిత అధికారులను నిలదీశారు. గత పదేండ్లలో సంక్షేమ పథకాలకు దూరమయ్యామని, కనీసం ఈప్రభుత్వం హయాంలో అయినా సంక్షేమ పథకాలు అందుతాయని భావించినప్పటికీ ఏకపక్షంగా లబ్ధిదారులను ఎంపిక చేశారని ఆవేదన వెలిబుచ్చారు.

పెండింగ్ పనుల పరిశీలన



నవతెలంగాణ-బయ్యారం:

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం శుక్రవారం మండలంలోని పలు గ్రామ పంచాయతీలలోని పెండింగ్ పనులను అధికారులు, కాంగ్రెస్ నాయకులు కలిసి పరిశీలించారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామ పంచాయతీలోని కొత్తతండా వద్ద గల సోమలకుంట పెండింగ్ పనులు, అల్లిగూడెం గ్రామ పంచాయతీలోని పంది పంపుల వాగుపై చెక్ డ్యాం నిర్మాణము కొరకు, కోయగూడెం గ్రామ పంచాయతీలో మసివాగుపై చెక్క్ డ్యాం నిర్మాణం కొరకు పనులను పరిశీలించారు. రైతుల యొక్క వ్యవసాయ భూములకు సమృద్ధిగా నీటిని అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ద్వారా ఈ చెక్ డ్యాంలను మంజూరు చేపించి వారి యొక్క ఆర్థిక స్థితి గతులను మెరుగు పరిచే విధంగా ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెండింగ్ పనులను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సనప సోమేష్, బత్తిని రామమూర్తి గౌడ్, మాజీ సర్పంచ్ పోలబోయిన వెంకటేశ్వర్లు, చింత ప్రసాద్, పూసం రమేష్, పర్షిక రాజు, మహేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలలో ఉపాధి పనులు కల్పించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న

నవతెలంగాణ-మరిపెడ

పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని, కేరళ తరహాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను మున్సిపాలిటీలో కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో ప్రజా పాలన సభల అనంతరం రాజన్న మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీలో 26 తండాలు, మూడు దళిత కాలనీలు, మేజర్‌గా జనాభాలో ఎస్సీ, ఎస్టీలు అత్యధికంగా వెనుకబడిన తరగతులు రెక్కల కష్టం మీద ఆధారపడ్డ నిరుపేద కుటుంబాలు ఉన్నాయన్నారు .గతంలో ఉపాధి హామీ పనులు చేసుకొని జీవనం గడిపేవారు మున్సిపాలిటీ అయిన తర్వాత పనులు లేక హైదరాబాద్, విజయవాడ ప్రాంతాలకు పొట్ట చేత పట్టుకొని వలస పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ భరోసా వర్తింపజేసి జాతీయ ఉపాధి పనులు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గుమ్మడవెల్లి గణేష్, పి.రాము, రాజు, వాడపల్లి చిన్నోడు, సమ్మయ్య, కృష్ణ, ఊసు మల్లయ్య, బానోతు రాములు, తదితరులు పాల్గొన్నారు.





నేడు మానుకోటలో..
సీపీఐ శతాబ్ది భారీ బహిరంగసభ

- ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ హాజరు
- తీగల విగ్రహం ఆవిష్కరణ
- సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి

నవతెలంగాణ-మహబూబాబాద్

సాయుధ పోరాట వీరుడు మానుకోట తొలి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణరావు విగ్రహాన్ని సెప్టెంబర్ 17 స్ఫూర్తి చిహ్నాన్ని ఆవిష్కరించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారధి తెలిపారు. శుక్రవారం సీపీఐ జిల్లా కార్యాలయం వీరభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజయ సారధి మాట్లాడారు. నేడు జనవరి 25న మానుకోట జిల్లా కేంద్రంలో సీపీఐ100 సంవత్సరాల శతాబ్ది సందర్భంగా భారీ బహిరంగ సభ జంక్షన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు." ముత్యాలమ్మ గుడి సెంటర్ నుంచి సభ వరకు భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈబహిరంగ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ మానుకోట ఎంపీ బలరాం నాయక్, చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర జిల్లా నేతలు పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వేలాదిమంది సీపీఐ కార్యకర్తలు అమరులయ్యారన్నారు. మానుకోట జిల్లా కేంద్రంలో 100 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఈకార్యక్రమానికి ఈ ప్రాంతంలోని పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవిలేకరుల సమావేశంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నిర్మాణ కమిటీ కన్వీనర్ బి.అజయ్‌సారథిరెడ్డి, పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగా చారి, తండా సందీప్, కేదాసు రమేష్‌లు పాల్గొన్నారు.

కష్టజీవులకు అండగా నిలిచేదే ఎర్రజెండా..

- సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ



నవతెలంగాణ-మరిపెడ

కష్టజీవులకు అండగా నిలుస్తూ వారికోసం పోరాడేదే ఎర్రజెండా అని సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రాల్లో సీపీఐ కర పత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈసం దర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 25వ తేదీన సీపీఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సీపీఐ 100 సంవత్సరాల ఆవిర్భావ సభ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ సభను కార్మిక, కర్షక, శ్రామిక, పేద, బడుగు, బలహీన వర్గాలు, అణగారిన వర్గాల ప్రజలు, వామపక్షవాదులు హాజరై జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని, అదేవిధంగా సీపీఐ మహబూబాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలని, రానున్న భవిష్యత్తు రోజుల్లో మహబూబాబాద్ జిల్లాలో ఒక బలమైన శక్తి నిరంతరం ప్రజల మధ్యన ఉండే పార్టీ కమ్యూనిస్టు మాత్రమేనన్నారు. ఈశతాబ్ది బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూననేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. కమ్యూనిస్టువాదులందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు వీరేందర్, యాకన్న, సమ్మయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడపొద్దు.

- అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ వెంకటరెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

మైనర్లు వాహనాలు నడపవద్దని నిబంధనలు పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ వెంకటరెడ్డి సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాలలో శుక్రవారం మహబూబాబాద్ విద్యార్థులకు రోడ్ సేఫ్టీ భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించాలని జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించాలని , ట్రాఫిక్ సిగ్నల్స్‌అనుసరించాలని, వాహనాలను ఓవర్‌టేక్ చేయవద్దని సూచించారు. కార్ డ్రైవింగ్‌లో సీట్ బెల్ట్, ద్విచక్ర వాహన డ్రైవింగ్ లో హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, మద్యం సేవించి వాహనాలు నడుపవద్దన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31 తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతయుతంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని సూరారం పాఠశాలలో శుక్రవారం జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రవాణా శాఖ అధికారి మొహమ్మద్ సమ్దాని,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుందర్లాల్ హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రతకు సంబంధించిన నియమాలు, ప్రమాదాలు జరగకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ సూరారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యాయులు జరుపుల రవీందర్, సతీష్, వెంకటేశ్వర్లు, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, మేరీ బాయ్, కవితాదేవి, సునీల్ చంద్రమౌళి, నగేష్, పాఠశాల బోధనేతర సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

నవతలెంగాణ-మహదేవ్‌పూర్



పేదలను అభివృద్ధి చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, అన్నారం మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని అన్నారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పరశువేణి నాగేష్‌యాదవ్, గ్రామ ఇంద్రమ్మ కమిటీ సభ్యులు అన్నారం (మాజీ) సర్పంచ్ శేఖర్‌రెడ్డి, రమాదేవి, దూనే సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్, అధికారులు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

సన్నధాన్యం బోనస్ వెంటనే చెల్లించాలి

రైతు సంఘం జిల్లా కన్వీనర్ ఎండీ అమ్జద్ పాషా

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలోని ఆయా ప్రభుత్వ రంగ కొనుగోలు సెంటర్లో సన్నధాన్యం అమ్మిన రైతుల బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని సివిల్ సప్లై జిల్లా అధికారి షాకి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కన్వీనర్ ఎండీ అమ్జద్‌పాషా గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం సెంటర్లో రైతులు ఆరబోసి అమ్మి నెలరోజులు గడుస్తున్నా నేటి వరకు బోనస్ డబ్బులు చెల్లించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కౌలు రైతులు సన్నకారు రైతులు డబ్బులు రాక అప్పులు చెల్లించలేక అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా వెంటనే బోనస్ డబ్బులు చెల్లించనిచో రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామనిహెచ్చరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు బోడ రమేష్, వాంకుడోత్ సమ్మయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యాహక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

నవతెలంగాణ-ములుగు

బాలికల సంరక్షణ చట్టం,విద్యాహక్కు చట్టం గురించి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు.ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం జాకారం గ్రామంలోని మినీ గురుకులం బాలికల పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ బాలికల సంరక్షణ చట్టం గురించి, విద్యాహక్కు చట్టం గురించి, బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి, బాలకార్మికుల చట్టాల గురించి, ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, ఉపాధ్యాయురాలు ఎం. అనిత, వి. నిర్మల, ఆర్ రజిని పాల్గొన్నారు.



తప్పులతడకగా ప్రజాపాలన సర్వే

అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన సర్వే తప్పులు తడకగా ఉందని దానివల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దావుద్ తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన ప్రభుత్వం అర్హులైన ప్రజలకు పథకాలను వర్తింప చేయకుండా అనహర్హులకు మాత్రమే అవకాశం కల్పిస్తుందని తెలి పారు. జరిగిన గ్రామసభలో ఇందిరమ్మ ఇల్లు లిస్టును పరిశీలిస్తే ఇండ్లు ఉన్న వారికి జాబితాలో మళ్లీ వారి పేర్లను చేర్చారన్నారు. సర్వే అధికారులు ప్రజలు పెట్టిన భ్రమలకైనా లోనయ్యారా లేక సర్వే నిర్వహించే విధానం అయినా తెలిసి ఉండకపోవచ్చు అని తెలిపారు. అసలు సర్వే బృందాలు ఎవరెవరు ఏయే ప్రాంతంలో నిర్వహించారూ పరిశీలించి వారిపై చర్యలు తీసుకొని తిరిగి రీ సర్వే నిర్వహించాలన్నారు. పేదలునిరుపేదలు గుర్తించి దశలవారీగా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-వెంకటాపురం

ఈ నెల 26న జరుపుకొనే 76 గణతంత్ర వేడుకల్లో డాక్టర్ అంబేద్కర్ చిత్ర పటం ఉండేలా చర్యలు తీసుకోవాలని శుక్రవారం తహ సీల్దార్ లక్ష్మీ రాజయ్యకు సామాజిక కార్యకర్త తిప్పనిపల్లి రాంబాబు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ నివేదికను ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతానని హామీ ఇచ్చారు.



ఏఎమ్మార్ హెడ్ ప్రభాకర్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని తాడిచెర్ల కాపురం టిప్పర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అజ్మీర రాజునాయక్ ఆధ్వర్యంలో కాపురం ఓసిపి బ్లాక్-1లో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డికిని శుక్రవారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు గిరినేని రాజేశ్వరరావు, మేకల ఐలయ్య, ప్రధాన కార్యదర్శి మేనం వెంకటేష్ , కోశాధికారి ఆవిరినేని రమేష్‌రావు, సంయుక్త కార్యదర్శి తాళ్ల లక్ష్మణ్, ప్రచార కార్యదర్శి శ్రీకాంత్, ప్రధాన సలహాదారులు ఎల్లస్వామి, అజ్మీర రవి, బడికల నరసయ్య , అయితే సంపత్ పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో తహశీల్దార్ కార్యాలయం నుంచి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వరకు పంచాయతీ రాజ్ ఇంజనీర్ నిధులు రూ.11.30లక్షలతో ఆర్చీ కమాన్, సిసి రోడ్డు అభివృద్ధి పనులు పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య,సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు శుక్రవారం ప్రారంభించారు. సిసి రోడ్డుకు నిధులు మంజూరు చేయించినందుకు రాష్ట్ర ఐటి, పరిశ్రమ, శాసనసభ వ్యవహారాల శాఖ దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు చైర్మన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



కర్పూరి ఠాకూర్ నాయీ 101జయంతి

నవ తెలంగాణ మల్హర్‌రావు/కాటారం

భారతరత్న అవార్డు గ్రహీత కర్పూరి ఠాకూర్ నాయి 101వ జయంతి వేడుకలను శుక్రవారం కాటారం కేంద్రంలో నాయి బ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సబ్ డివిజన్ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కొయ్యల రాజయ్యనాయీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ గిరి సమ్మయ్య నాయి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొలిపాక రమేష్, టౌన్ అధ్యక్షులు కొయ్యల రమేష్,కార్యదర్శి విజయగిరి రాజయ్య, పందిళ్ళ రాజయ్య,దడిగల శేఖర్, పోలాస మల్లేష్, పసునూటి రవీందర్,మొగిలిచర్ల రాజు దడిగల శ్రీనివాస్ అడ్డూర్ శ్రీకాంత్, చేరాల మొగిలి, పందిళ్ళ నాగరాజ్ ,అడ్డూరి శ్రావణ్ పాల్గొన్నారు.

ఉద్యమాల స్ఫూర్తితోనే 'మల్లంపల్లి' మండలంగా ఏర్పాటు

పదేళ్లుగా మండల ఏర్పాటును మభ్య పెట్టిన బీఆర్ఎస్

ఇచ్చిన హామీ మండలాన్ని ఏర్పాటు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

జేడీ మల్లంపల్లి మండలంగా నామకరణానికి కృషి

మంత్రులు కొండా సురేఖ

నవతెలంగాణ-ములుగు



మల్లంపల్లి పరిసర గ్రామాల ప్రజల ఉద్యమాల స్ఫూర్తితో మల్లంపల్లి మండలం ఏర్పడిందని, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కషితో ప్రజల కళ సాకారం అయ్యిందని రాష్ట్ర అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం ములుగు జిల్లాలో నూతనంగా ఏర్పడిన మల్లంపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని మంత్రులు ప్రారంభించారు. అంతకుముందు 33 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ గోదాంను మంత్రులు ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రజలతో కలిసి అంగడి మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ర్యాలీగా వెళ్లగా అక్కడ స్థానిక కాంగ్రెస్ నేతలు, మండల సాధనా సమితి నాయకులు ఏర్పాటు చేసిన భారీ గజమాలతో మంత్రులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి పిసిసి అధ్యక్షుడుగా ఉన్న సమయంలో ములుగు పర్యటనకు వచ్చినప్పుడు మల్లంపల్లి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మండలం ఏర్పాటు చేస్తూ ప్రజల కళను సాకారం చేశారని అన్నారు.గత 10సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశించిందని అన్నారు.రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పార్టీని గద్దె దించి ప్రజా సంక్షేమం కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని అన్నారు.10సంవత్సరాలుగా మల్లంపల్లి మండలం కోసం ప్రజలు పోరాటాలు ,ధర్నాలు,,రాస్తారోకో లు చేయగా ఎన్నికలు వచ్చిన ప్రతి సారి మండలం ఇస్తామని మభ్య పెడుతు నానా ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి మల్లంపల్లి మండల ఏర్పాటు కళను సాకారం చేశారని అన్నారు.మల్లంపల్లి మండల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, జిల్లా అభివృద్ధికి మంత్రి సీతక్కతో కలిసి మేడారంలో కొలువైన సమ్మక్క సారలమ్మలుగా ఒక్కటై కషి చేస్తామని అన్నారు.తాము ఎప్పుడు వేరు కాదని,ఎప్పటికీ ఒక్కటిగానే ఉంటామని అన్నారు.

ప్రజల కళను సాకారం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి : మంత్రి సీతక్క

గత బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సందర్భంగా తీసుకువచ్చిన జీఓతో మల్లంపల్లి మండలం ఏర్పాటుకు అవకాశం లేకపోయినప్పటికీ 5ఎంపిటిసి, 2రెవిన్యూ గ్రామాలతో కలిపి మల్లంపల్లి ప్రజల కళను నెరవేర్చిన గొప్ప నాయకుడు సిఎం రేవంత్‌రెడ్డి అని మంత్రి సీతక్క అన్నారు. మల్లంపల్లి మండలంలోని ఉమర్ ఖాన్ భూములను సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇచ్చే విధంగా కషి చేస్తానని అన్నారు. ఈ ప్రాంత రైతులకు 2పంటలకు నీరు అందించేలా నీటి ప్రాజెక్టులకు ప్రతిపాదనలను పంపించానని తెలిపారు. రామచంద్రపురంలో సాగునీటి కాలువలకు భూమి కోల్పోయిన రైతుల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నిర్మాణం కోసం రూ.50లక్షల నిధులను ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలపై గ్రామాలలో నిర్వహించే గ్రామ సభలలో లబ్ధిదారులు గొడువలు పెట్టుకోవద్దని, బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేయవద్దని అన్నారు. కన్నాయిగూడెంలో నిర్వహించిన గ్రామ సభలో బీఆర్ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకంగానే అమాయక వ్యక్తిని ఆత్మహత్య చేసుకునేలా ప్రోత్సహించడం సరికాదని హితవు పలికారు. ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నూతన మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవణాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.

ప్రజలకు తోడుగా ఉంటాం : మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్

నూతనంగా ఏర్పడిన మల్లంపల్లి మండల ప్రజలకు నిత్యం తోడుగా ఉండి అండగా ఉంటానని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ అన్నారు.తన ఎంపీ నిధుల నుంచి మార్కెట్ యార్డ్ నిర్మాణం కు రూ.20 లక్షల నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.నూతన మండల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మార్నేని రవీందర్ రావు డీసీసీబీ, చైర్మన్ వరంగల్, అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, బొక్కా సత్తిరెడ్డి, చైర్మన్ పీఏసీఎస్ ములుగు, మర్రి రాజు యాదవ్, ప్యాక్స్ ములుగు వైస్ చైర్మన్, సర్దార్ సింగ్, డీసీఓ తహసిల్దార్ విజయ భాస్కర్, మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో గ్రామసభలన్నీ అట్టర్ ప్లాప్

పోలీసుల పహారాలో గ్రామసభలు

బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి

నవతెలంగాణ-ములుగు

పోలీస్ పహారాలో ్యన గ్రామసభలు నిర్వహించడం చాలా దారుణమని, ఇది ప్రజల హక్కులను కాలరాయడమేనని ములుగు జెడ్పీ మాజీ చైర్‌పర్సన్, ములుగు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు అట్టర్ ప్లాప్ అయినట్లు కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందని,కొత్త పథకాల ఆశ చూపించి ప్రజల దగ్గర ఓట్లు దండుకున్న ప్రభుత్వం ప్రస్తుతం ప్రజలకు మొండి చేయి చూపిస్తుందన్నారు. గతంలో నిర్వహించిన సర్వేలు దరఖాస్తులకు సంబంధించిన వివరాలు ఏమయ్యాయో కూడా ఎవరికి తెలియదని, కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామంలో జరిగే గ్రామసభలో అధికారుల సమక్షంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అన్ని విధాల అర్హత వున్న కుమ్మరి నాగేశ్వరరావు అనే లబ్ధిదారులు సంక్షేమ పథకం తనకు రాలేదని మనస్థాపనతో ఆత్మహత్యయత్నానికి పాల్పడడం చాలా బాధాకరమన్నారు.



ప్రభుత్వంపై పోరాడి మన హక్కులను సాధించుకొని విజయం సాధించాలని, అంతేగాని లబ్ధిదారులు ఎవరు మనోధైర్యం కోల్పోవద్దన్నారు. జిల్లాలో సోయలేని సీతక్క మంత్రిగా ఉండడం ములుగు ప్రజల దౌర్భాగ్యమని, పురుగుల మందు తాగి లబ్ధిదారుడు ఆసుపత్రిలో ఉంటే ఆ లబ్ధిదారున్ని, అతని కుటుంబాన్ని కనీసం పరామర్శించకుండా ఓపెనింగ్ పేరుతో జిల్లాలో మంత్రులు అందరు కలిసి ఉత్సవాలు చేసుకోవడం బాధాకరమన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి జిల్లా ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

రోగులకు ఆప్యాయతతో వైద్య సేవలు అందించాలి

ములుగు డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాలరావు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులను ఆప్యాయతతో పలకరిస్తూ వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఐ.యాల్. ఆర్, ల్యాబ్ టెక్నీషియన్ గదులను పర్యవేక్షించి ల్యాబ్ లో చేస్తున్న పరీక్షల గురించి ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ఆప్యాయతతో వైద్య సేవలు, వైద్య పరీక్షలు అందించాలని అక్కడి సిబ్బందికి తెలిపారు. తర్వాత పస్రా ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రాజెక్టు నగర్ ఆయుష్మాన్ ఆరోగ్యం సందర్శించి మందుల నిల్వలను అడిగి తెలుసుకున్నారు. ఆయుష్మాన్ ఆరోగ్యం ఓపి, హాజరు రిజిస్టర్‌ను పరిశీలించినారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని



సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, చంద్రకాంత్, డీఈవో కిరణ్ ల్యాబ్ టెక్నీషియన్ నిఖిత పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్యాన్ని పెంపొందిస్తూ విలువైన విద్యను అందించాలి

ములుగు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విపిన్ కుమార్

నవతెలంగాణ-ములుగు

ఆరోగ్యాన్ని పెంపొందించి భవిష్యత్తులో సమాజానికి విలువలతో కూడిన విద్యార్థులను అందించాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం పాఠశాలల పిల్లల ఆరోగ్యం, సంరక్షణ కార్యక్రమం మీద మండల్ లెవెల్ రిసోర్స్ పర్సన్స్‌కు శిక్షణ శిబిరం నిర్వహించారు. శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ సంయుక్తంగా పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన సేవలు, అవగాహన కార్యక్రమాల ద్వారా పాఠశాలల విద్యార్థులకు శారీరకపరంగా మానసికంగా ఆరోగ్యాన్ని పెంపొందించి భవిష్యత్తులో సమాజానికి విలువలతో కూడిన విద్యార్థులను అందించాలని కోరారు. ఈ శిక్షణలో పోషణ వ్యక్తిగత పరిశుభ్రత పారిశుద్ధ్యం లింగ సమానత్వం, మానసిక ఆరోగ్యం, హింస, కౌమార దశలో మార్పులపై ఆరోగ్య సిబ్బందికి, విద్యాశాఖ టీచర్స్‌కు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ తర్వాత మండల స్థాయిలోని అన్ని పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని



మండల శిక్షకులకు, జిల్లా పిల్లల ఆరోగ్యం వ్యాధి నిరోధక టీకాలు ఆర్ బిఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్. రణధీర్ శిక్షకులకు తెలిపారు. ఆరోగ్య సిబ్బందికి, ఉపాధ్యాయులకు ఆర్బిఎస్. కే డాక్టర్. శ్రీలత, నవీన్, ఉపాధ్యాయులు ఎస్.కె దహమూద్ మహేష్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డెమో సంపత్ పూర్ణ సంపత్ రావు, దుర్గారావు, వెంకట్ రెడ్డి, సురేష్ బాబు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

గురుకుల సెక్రటరీ సీతాలక్ష్మి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

గిరిజన గురుకుల పాఠశాలలో కళాశాలలో ప్రభుత్వమెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని గురుకుల సెక్రటరీ సీతా లక్ష్మీ తెలిపారు. మండల కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాల స్పోర్ట్స్ పాఠశాల బాలురు బాలికల కళాశాలలను ఆమె సందర్శించారు. కళాశాలలోని డార్మెటరీలను డైనింగ్ హాళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. గురుకుల చీఫ్ సెక్రటరీ ఆదేశానుసారం రెండు రోజులపాటు కళాశాలలో తనిఖీ చేయడం జరిగిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ లు



లెక్చరర్లు విధిగా సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ హరి సింగ్ డిసిఓ శ్రీనివాసరెడ్డి, ఆయా కళాశాల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

ఇసుక భూములను రైతు భరోసా నుండి తొలగింపు

రసాభాసగా గ్రామసభ

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభ రసాబాసాగా మారింది. ప్రజాపాలన గ్రామసభలో భాగంగా గతంలో సర్వే చేసిన జాబితాను మండల ప్రత్యేక అధికారి రాంపతి చదివి వినిపించారు. ఇందిరమ్మ రైతు భరోసా పథకంలో సాగులోలేని 220ఎకరాల ఇసుక భూమిని గుర్తించి వాటిని వివరాలను వెల్లడించి తొలగిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకుడు సప్పిడి రాంనర్సయ్య మాట్లాడుతూ మండలానికి కేవలం 350మాత్రమే వస్తాయని ప్రభుత్వం ప్రకటించిందని, 2068 మందికి ఇళ్లు ఎలా చేస్తారని, ఎప్పుడు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ క్రమంలో మాజీ కన్నాయిగూడెం జెడ్పీటీసీ కరమ్‌చందు గాంధీ మీకు 350 ఇళ్లు ఇస్తారని ఎవరు చెప్పారు.మీ దగ్గర ఏమైనా ఆధారాలున్నాయని మండిపడ్డారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు మధ్య తోపులాట, వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ విషయాన్ని గమనించిన సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజొద్దీన్ ఇరువర్గాలను చెదరగొట్టి అక్కడి నుంచి పంపించివేశారు. గ్రామ సభను ముగించినట్లు రాంపతి తెలిపారు.కార్యక్రమంలో ఏఎస్పీ శివం ఉపాధ్యయ, తహశీల్దార్ జగదీష్, ఆర్ఐ కిరణ్‌కుమార్, ఎంపీడీఓ రాజ్యలక్ష్మీ, ఈజీఎస్ ఏపీఓ చరణ్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామ సభల్లో జావాబుదారీతనం కరువు

బీఎస్‌పి జిల్లా అధ్యక్షులు కోగిల అజయ్‌కుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

గ్రామసభలో జవాబుదారీతనం కరువైందని జిల్లా బీఎస్పీ పార్టీ అధ్యక్షులు కోగిల అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు జరిగిన గ్రామసభలో అధికారులను ఉద్దేశించి అజయ్‌కుమార్ మాట్లాడారు. ప్రజల నుండి కనీసం ఒక్క ప్రశ్న కూడా సమాధానం చెప్పకుండా అధికారులు గ్రామసభను దాటవేశారని ఆరోపించారు. గ్రామసభ అధికారుల ఇష్టానుసారంగా జరిగిందిని, సభలో కార్యదర్శి, తహసిల్దార్, ఎస్ఐ తదితర మండల అధికారులు సమక్షంలో ఇండ్ల,రేషన్‌కార్డ్‌ల వివిధ పథకాల జాబితా, చదివి అందరికి ఇండ్లు వస్తాయని పథకాలు వస్తాయని చెప్పి ప్రజలు పలు విషయాలపై స్పష్టత కోరగా ఏ సమాధానం చెప్పకుండా దాటవేశారని అన్నారు. గ్రామ ప్రజలు,కొన్ని ప్రజా ఆమోదయోగ్యమైన ప్రశ్నలను అధికారులను సభలో అడుగుతున్న సరే ఇది నిరంతర ప్రక్రియ అని ఒక్కటే మాట చెప్పి సభను హుటాహుటిన వదిలి అధికారులు చేతులు దులుపుకున్న తీరు దారుణం అంటూ వాపోయారు. లబ్ధిదారుల ఎంపికలలో నిరుపేదలకు న్యాయం జరిగేలా ప్రస్తుత అధికారిక పార్టీ, ప్రభుత్వ అధికారులు తదుపరి కార్యచరణలో పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవాలని, లేకుంటే నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.



అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో గ్రామసభలు

బీఆర్ఎస్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్

నవతెలంగాణ-ములుగు

ములుగు నియోజకవర్గ కేంద్రంలో అధికారుల ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమంలో కనీసం ప్రజలు బాధితులు తమ సమస్యలు గోడును వెళ్ళబుచ్చు కోకుండా అధికార పార్టీ నాయకులు ప్రజలను అడ్డుకోవడం వారి అభద్రతా భావానికి నిదర్శనమని కోగిల మహేష్ అన్నారు. గ్రామ సభల్లో అధికారులు సైతం అధికార పార్టీ నాయకులకు వంత పడటం సోచనీయమని అన్నారు.ప్రజల తరపున ప్రశ్నిస్తుంటే ప్రతిపక్ష నాయకులను అధికారులు, పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించకుండా ఇక్కడి నుండి వెళ్లిపోమనడం దారుణమన్నారు. .కేవలం స్థానిక సంస్థల్లో ఓట్ల కోసమే కోసమే అర్హుల జాబితాను విడుదల చేస్తూ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ప్రజల దృష్టి మళ్లించడానికి గ్రామసభల నిర్వహణ తప్ప నిజంగా చిత్తశుద్ధి ఉంటే అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ పెద్దలు లబ్ధిదారుల లిస్టును విడుదల చేశాకే ధైర్యం ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేయాలని అన్నారు. గ్రామసభల్లో ప్రజలు నిలదీస్తుంటే వ్యతిరేకత ఏర్పడకూడదని వారి అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్ష నాయకులను పోలీసుల చేత బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని కోగిల మహేష్ తెలిపారు. ఏమైనా నిజమైన అర్హులకు పేదలకు లబ్ధి చేకూరే దాకా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కోగిల మహేష్ తెలిపారు.



స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధి కోసమే గ్రామసభలు

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహనాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి కోసమే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ గ్రామసభలు నిర్వహిస్తుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని చల్వాయి గ్రామంలో జరిగిన గ్రామసభల నిర్వహణ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి నరసింహ నాయక్ మాట్లాడారు. ప్రజలను మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతోందని విమర్శించారు.ప్రజలను కాంగ్రెస్ మోసాలకు గురికాకుండా బీఆర్ఎస్ నాయకులు వివరించి ఎండగట్టాలని సూచించారు. ప్రభుత్వ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ప్రజలను దారి మళ్లించడానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు నామ్ పూర్ణచందర్, మాజీ సర్పంచ్ ఈసం సమ్మయ్య, బురెడ్డి మధు, బొల్లం ప్రసాద్, బైకాని ఓదేలు, దర్శనాల సంజీవ, రేన్ల శ్రీనివాస్, అజ్మీర సురేష్, రామ్‌రెడ్డి, కొంపెల్లి కృష్ణారెడ్డి, కుమ్మరి వెంకన్న, బుడిగ రఘువీర్, కుర్చపల్లి విజయ్, కొండా రమేష్, కారపాటి కృష్ణ పాల్గొన్నారు.



అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

నవతెలంగాణ-మహాదేవపూర్



కాటారం మండలంలోని రుద్రారం, చింతకాని గ్రా మాల్లో, మహా ముత్తారం మండలం యామన పల్లిలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభల్లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలనే ఉదేశ్యంతో ఈ ప్రజాపాలన గ్రామసభ నిర్వహించడం జరుగుతుందన్నారు., గ్రామ సభలలో లబ్ధిదారులు ఇంకా ఎవరైనా పేర్లు లేకపోతే మళ్లీ పేర్లు నమోదుకు దరఖాస్తులు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాద్, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓకు పిఆర్టియు కాలమానిని బహుకరణ

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండల పిఆర్టి^ు తెలంగాణ మండల శాఖ అధ్యక్షులు శరత్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల విద్యాధికారి బాల్నే ప్రకాష్ బాబుకు జిల్లా పి ఆర్ టి యు తెలంగాణ ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత పిఆర్టియు తెలంగాణ జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా కాలమానిని బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల సముదాయ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత ,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయురాళ్లు కళ్యాణి, సరావత్ సుల్తానా,మరియు పిఆర్టియు తెలంగాణ జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, మండల కార్యదర్శి అనిల్, రాజుకుమార్, అన్వర్, బోధనేతర సిబ్బంది స్వాతి, మహేష్, రాజయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేయబోతున్న నాలుగు సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరు ఆందోళన చెందవద్దని ఎంపిడిఓ శ్యాంసుందర్, తాజా మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దతుండ్ల గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సభ నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇల్లు,నూతన రేషన్ కార్డులు తదితర పథకాలపై అవగాహన నిర్వహించి, అర్హులైన వారి జాబితాను వెల్లడించారు. అర్హుల పేర్లు జాబితాలో రాకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎపిఓ గిరి హరీష్, కార్యదర్శి పెంచాల సతీష్,ఇన్చార్జ్ ఆర్ఐ నరేష్, ఏఈఓ శిరీష,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



అర్హులను గుర్తించేందుకే గ్రామసభలు

కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్

నవ తెలంగాణ-మల్హర్‌రావు

అర్హులైన ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలితాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, అర్హులను గుర్తించేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లుగా భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్, పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య,సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతిరావు తెలిపారు.శుక్రవారం తాడిచెర్లలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు.అర్హత ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి లబ్ధి చేకూర్చనున్నట్లు వివరించారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ చెం దవద్దని సూచించారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా అర్హులైన వారందరికీ పథకాల వర్తింపజేస్తామన్నారు.



ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-గణపురం


గణపురం మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ ప్రాజెక్టు ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కేటీపీపి జేఏసీ చైర్మన్ కన్వీనర్లు అల్లం ఓదెలు, బీరెల్లి రాజు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఐదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం, యజమాన్యం వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఊర నవీన్‌రావు. నాయకులు పూర్ణచందర్, నరేందర్, రమేష్, సాయి, రాజశేఖర్, కృష్ణారెడ్డి, శివ, వేణు, రాజు, రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండా గద్దెపై అంబేద్కర్ చిత్రపటానికి ఉంచాలని తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-చిట్యాల

జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతీ ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ సమయంలో బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని జెండా గద్దెపై ఏర్పాటు చేసేలా చూడాలని తహసీల్దార్ కార్యాలయంలో ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు పర్లపెల్లి కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అశోక్, కార్యదర్శి మట్టే వాడ కుమార్ పుల్ల సతీష్ పాల్గొన్నారు



.రాష్ట్ర యూత్ సర్వీస్ డైరెక్టర్ కాళేశ్వరంలో పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వర ముక్తీశ్వరస్వామివారిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర యూత్ సర్వీస్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు దర్శించుకున్నారు. ముందుగా ఆయనకు అర్చకులు రాజగోపురం వద్ద నుండి మర్యాద పూర్వక స్వాగతం పలికి స్వామివారి అభిషేకం, అమ్మవారి ఆలయంలో దర్శనం, అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించారు. తీర్ధ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



ప్రెస్‌క్లబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ టేకుమట్ల

టేకుమట్ల మండల కేంద్రంలో నూతన ప్రెస్‌క్లబ్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో ప్రజా సమస్యల పట్ల ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రతి సమస్యను ప్రజలకు చేరవేస్తూన్న పత్రిక మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పత్రిక మిత్రులు అందరూ కలిసికట్టుగా ఉండి ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమానికి ఎస్ఐ సుధాకర్, కాంగ్రెస్, బీఆర్ఎస్,బీజేపీ మండల, జిల్లా నాయకులు హాజరయ్యారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం



పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు అన్నారు. శుక్రవారం మండలంలోని గణపురం చెల్పూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నాలుగు ప్రభుత్వ పథకాలపై గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారి అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేశారని అట్టి జాబితాను ఫైనల్ చేయుటకు ప్రజల అభిప్రాయాలు సేకరణకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అర్హులైన లబ్దిదారులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రజల. మధ్యలో ఎంపిక జరగాలని నిష్పక్షపాతంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పథకాల అమలులో, ఇందిరమ్మ కమిటీలను భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. తాను జన్మనిచ్చిన మండలంలో ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూస్తానన్నారు. లిస్టులో పేరు రాకున్నా ఆందోళన చెందవలసిన అవసరం లేదని మరోసారి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవి. తహసిల్దార్ సత్య నారాయణ స్వామి. ఎంపీడీవో ఎల్ భాస్కర్, కార్యదర్శులు విజేందర్, హేమంత్ పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి : అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం మండలంలోని పర్లపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ రాహుల్ శర్మ తో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం అన్ని విధాల అభివద్ధి చేసేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో భాగంగా జనవరి 26వ తేదీ నుండి ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి గత నాలుగు రోజులుగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాభితాలో పేర్లు లేనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సునీత, తహశీల్దార్ సునీత, ఎంపిడిఓ హుస్సేన్, అర్ ఐ సురేందర్ రెడ్డి, ఏ ఓ సురేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

పేదల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యన్న కృషి

సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-గణపురం



పేదల పక్షపాతి ఎమ్మెల్యే గండ్ర సత్యన్న అని, పేద ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్నాడని ఇలాంటి నాయకుడు కమ్యూనిస్టు పార్టీలో ఉంటే బాగుండేదని కొత్తగూడెం సిపిఐ ఎమ్మెల్యే ఫ్లోర్ లీడర్ కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఘనపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ ఎమ్మెల్యే నిరుపేద ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యే కావడం అదృష్టం అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూపాలపల్లిలో గుడిసెలు వేసుకున్న వారితో మాట్లాడేందుకు వస్తున్న క్రమంలో ఎమ్మెల్యే సత్యనారాయణరావుకు ఫోన్ చేస్తే అన్నా రాండి. ఇద్దరం కలిసి వెళ్దాం నిరుపేదలకు పట్టాలు కచ్చితంగా ఇద్దామని చెప్పిన ఎమ్మెల్యే సత్య నారాయణరావు అన్నారు. ఇతర ఎమ్మెల్యేలు అయితే వేసుకున్న గుడిసెలను ఎప్పుడో పీకించే వారని, గుడిసెవాసుల ప్రాంతంలో వారికి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వారికి కావాల్సిన సదుపాయాలు కూడా కల్పించాడని ఇలాంటి ఎమ్మెల్యే నియోజక వర్గానికి దొరకడం అదృష్టం అన్నారు.

బీఆర్ఎస్ హాయంలోనే చెరువులు, వాగుల్లో నీళ్లు..

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్

నవతెలంగాణ-చిట్యాల



చెరువులు, వాగులు ఎండుతున్న రైతన్నలకు నీరు అందించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వాయంలోనే చెరువులు నిండా నీళ్ల ఉండేదని రైతులకు నీరు కరెంటు సమృద్ధిగా అందించిన ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్, మాజీ జడ్పిటిసి గొర్రె సాగర్ అన్నారు. శుక్రవారం మండలంలోని నవాబుపేట చిట్యాల మీదుగా ప్రవహిస్తున్న చలివాగును, చెరువులను, చెక్‌డ్యామ్ వారు పరిశీలించారు. పూర్తిగా ఎండిపోయి ఉన్నా చలివాగున చెరువులను సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెరువులు, నిండుకుండలా ఉండేవని అన్నారు రైతులకు నీటి ఎద్దడి లేకుండా ఉండేదని పంటలకు సమద్ధిగా నీరు ఉండేదని పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హాయంలో ఎస్ ఆర్ ఎస్ పి కాలువల ద్వారా చెరువులు నింపి వాగులకు నీరు వదిలేదని దీంతో రైతన్నలు వేసిన వరి మొక్కజొన్న పంటలు సమద్ధిగా పండేవని తెలంగాణ రాష్ట్రం సస్య శ్యామలంగా ఉందని అన్నారు. నేడు చిట్యాల మండల వ్యాప్తంగా రైతులకు యాసంగిలో వారి మొక్కజొన్న వంటలు అధిక మొత్తంలో వేశారని అన్నారు. దీనికి నీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి చిట్ట చివర ఆయకట్టు వరకు రెండు పంటలకు నీరు అందేలా అధికారులను, ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేసి రైతుల పంట పొలాలకు నిలందించేంతవరకు నిద్దుర పోలేదన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో మానేరు, చలివాగు,మోరంచవాగు ద్వారా ఎండాకాలం కూడా చెరువులను,చెక్ డ్యామ్ లను నింపి రెండు పంటలు పండించేలా కృషి చేసిందన్నారు.స్థానిక ఎమ్మెల్యే స్పందించి చలివాగుకి నీటిని విడుదల చేసి చెక్ డ్యామ్ నింపి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మడికొండ రవీందర్‌రావు, పెరుమాండ్ల రవీందం "గౌడ్, పిట్ట సురేష్, ఆరెపల్లి సమ్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సాధ రాజు, పప్పు శ్రీనివాస్, వలబోజు నరేష్, ఈసంపల్లి రాములు, పర్లపల్లి సాంబయ్య, తిరుపతి భద్రయ్య, ఓర్సు శ్రీకాంత్ పాల్గొన్నారు.

గ్రామసభల ఆమోదంతో లబ్ధిదారుల ఎంపిక

అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్

నవతెలంగాణ-మల్హర్‌రావు



గ్రామసభల ఆమోదంతోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల అర్హుల జాబితాలపై శుక్రవారం మండలంలోని రుద్రారం గ్రామసభను పరిశీలించి మాట్లాడారు అధికారులు నాలుగు పథకాల అర్హుల జాబితాలను గ్రామసభల్లో వినిపించిన క్రమంలో అందులో ఎలాంటి అభ్యంతరాలు వచ్చినా పరిగణనలోకి తీసుకుంటామన్నారు. నాలుగు పథకాలకు సంబంధించి సిద్ధం చేసిన అర్హుల జాబితాలో పేర్లు లేని అర్హత కలిగిన వారు ఎవరైనా ఉంటే తిరిగి మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు ఇచ్చినా గ్రామసభల్లో తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలతో దరఖాస్తులు తీసుకుంటున్నట్లుగా తెలిపారు. ఎలాంటి అభ్యంతరాలు లేకపోతే సంబంధిత పథకం అర్హుల జాబితాను గ్రామసభ ఏకగ్రీవంగా ఆమోదిం చినట్లు ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవి కుమార్, తాజా మాజీ వైస్ ఎంపిపి బడితేల స్వరూప రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ సంగ్గెం రమేష్, కార్యదర్శి సాయి చరణ్,రెవెన్యూ, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ కార్మికులు లేకుంటే కరెంటు ఉత్పత్తే లేదు

వెట్టి చాకిరి చేయించుకుంటున్న యజమాన్యం

కెటీపిపి కార్మికులకు

ఎమ్మెల్యే కూనంనేని సంఘీభావం

నవతెలంగాణ-గణపురం



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్. కేంద్రాలు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్‌లో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులు లేకుంటే విద్యుత్తు ఉత్పత్తే లేదని కొత్తగూడెం సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. శుక్రవారం గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో తెలంగాణ విద్యుత్ అర్టిజన్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కెటిపిపి జెఎసి చైర్మన్ కన్వీనర్ అల్లం ఓదెలు, బీరెల్లి రాజు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు ఐదవ రోజుకు చేరుకుంది. వీరికి ఎమ్మెల్యే సాంబశివరావు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెన్కోలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులు 20వేల మంది ఉన్నారని, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లో 52,000 మంది ఉన్నారన్నారు. ఆర్టిజన్ కార్మికులు లేకుంటే విద్యుత్తు ఉత్పత్తే లేదన్నారు. ఆర్టిజన్ కార్మికులు ప్రతిరోజు వెట్టిచాకిరి చేస్తూ వారి కుటుంబాలను పోషించు కుంటున్నారన్నారు. ఆర్టిజన్ కార్మికులు దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అలాంటి కార్మికులను ఇప్పటి వరకు పర్మినెంట్ చేయకపోవడం విడ్డూరమన్నారు. ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేసి వారి చదువులకు తగ్గట్టు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికి రక్షణ కవచం రాజ్యాంగం

26న కాటారంలో రాజ్యాంగ స్థూప ఆవిష్కరణ

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం



దేశానికి రక్షణ కవచం రాజ్యాంగమని, రాజ్యాంగంలో అందరి హక్కులు పొందపర్చబడి ఉన్నా యని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజ గృహాలో కాటారంలో ఏర్పాటు చేయనున్న రాజ్యాంగ స్థూప కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు సందర్భంగా కాటారం ప్రధాన కూడలి అంబేద్కర్ చౌరస్తాలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా జక్కు రాకేష్ సౌజన్యంతో బహుజన సేన ఆధ్వర్యంలో రాజ్యాంగ స్థూప ఆవిష్కరణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లుగా తెలిపారు. అయితే రాజ్యాంగ స్థూప ఆవిష్కరణకు కాటారం సబ్ డివిజన్ డీఎస్పీని అనుమతి అడిగితే ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ రాజ్యాంగం బుక్కు పట్టుకుని దేశమంతా తిరుగుతున్నారని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగంలో ఏం ఉందనే విషయం ప్రజలకు తెలియాలనే రాహుల్‌గాంధీ కోరుకుంటూ రాజ్యాంగం పట్టుకుని దేశమంతా పర్యటిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగ స్థూప ఆవిష్కరణకు అనుమతి ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించక తప్పదన్నారు. రాజ్యాంగం అనుగుణంగానే మంథని ఎమ్మెల్యే మంత్రిగా కొనసాగుతున్నారని, ఈ విషయంపై మంత్రి స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ స్థూప ఆవిష్కరణకు ప్రజాస్వామ్య వాదులు,మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడంతో పాటు రాజ్యాంగం గురించి పూర్తిగా తెలుసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



స్టాండింగ్ ఆర్డర్స్‌తో ఆర్టిజన్స్‌కు శాపం

జిల్లా కన్వీనర్ మోత్కూరి కోటి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

స్టాండింగ్ ఆర్డర్స్‌తో విద్యుత్ ఆర్టిజన్స్ కార్మికులకు శాపంగా మారిందని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ జిల్లా కన్వీనర్ మోత్కూరి కోటి అన్నారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా సర్కిల్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ఐదవ రోజు జేసీ కన్వీనర్ మోత్కూర్ కోటి ఆర్టిజన్ కార్మికులకు శాలువాలు కప్పి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మోత్కూరి కోటి మాట్లాడుతూ ఒకే సంస్థలో ఒకే రూల్స్ ఉండాలని స్టాండింగ్ ఆర్డర్ వలన ఆర్టిజన్ కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తద్వారా పదవీ విరమణ చెందినప్పుడు గ్రాట్యుటీ బెనిఫిట్స్ లేకుండా ఖాళీ చేతులతో రిటైర్మెంట్ అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిలే నిరాహార దీక్షలో భాగంగా సర్కిల్ పరిధిలో ఉన్న భూపాలపల్లి డివిజన్ ములుగు డివిజన్ నుండి ఆర్టిజన్స్ దశలవారిగా సుమారు 160 మంది పాల్గొన్నారని, విద్యుత్ శాఖలో ఆర్టిజన్ కార్మికులు 19666 మంది విధులు నిర్వహిస్తున్నారని వీరికి అర్హతను బట్టి ఐటిఐ చేసిన వారికి జేఎల్ఎమ్స్ డిగ్రీ చేసిన వారికి జూనియర్ అసిస్టెంట్ డిప్లమో చేసిన వారికి సబ్ ఇంజనీర్ పదో తరగతి చదివిన వారికి ఆఫీస్ సబార్డినేట్ లుగా కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు.కన్వర్షన్ చేయడం ద్వారా సంస్థపై ఇలాంటి ఆర్థిక భారం పడదని తెలిపారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం యాజమాన్యం స్పందించి న్యాయమైన డిమాండ్ కన్వర్షన్ తక్షణమే చేయాలని లేని యెడల టీవీఎస్ జేఏసీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20 చలో విద్యుత్ సౌధా ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ రిలే నిరాహార దీక్షలో మానస,ధనలక్ష్మి,పి.మానస,యల్లా సురేందర్ రెడ్డి, అంకుషావలి చారి, రవీందర్, చందు, రాజేందర్, పైటయ్య, రామచందర్, రాజయ్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం గ్రామంలో ఇటీవల అనారోగ్యం, వివిధ కారణాలతో మరణించిన కంబాల సాయి,కడారి రామక్క, కొమ్మెర సుగుణ, బట్టు లక్ష్మీ తదితర బాధిత మృతుల కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శుక్రవారం పరామర్శించి, అధైర్య పడొవద్దు బీఆర్ఎస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు రాఘవ రెడ్డి,యాదగిరి రావు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్ : మండలం బెగ్లూర్ గ్రామంలో మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన రహీం ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోగా వారి కుటుంబాన్ని శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, బెగుళూరు గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచి శ్రీపతి బాబు, బెగుళూరు మాజీ ఎంపీటీసీ తసల్ల పద్మ ఓదెల యాదవ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ రాజన్న, యూత్ నాయకులు సుంకే మధు, సూరారం మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్

మంథని నియోజకవర్గం పలిమెల మండలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారకార్థం చక్రవర్తి హాస్పటల్ వారి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు పలిమెల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండె బోయిన చిన్నన్న మండల యూత్ అధ్యక్షులు రాజేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొంటారని,ప్రభుత్వ పాఠశాల పలిమెల మండల కేంద్రంలో సమయం ఉదయం 10గంటలకి ప్రారంభమవుతుందని తెలిపారు. ఆరోగ్య శిబిరానికి వచ్చిన వారికి భోజన సౌకర్యం ఉన్నదని వారి పేర్కొన్నారు.

మృతుల కుటుంబాలకు కీర్తిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ టేకుమట్ల

టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బండార సమ్మయ్య తండ్రి బండారి రాజయ్య కుటుంబాన్ని, గుమ్మడల్లి గ్రామంలో మరణించిన పురుషోత్తంరెడ్డి కుటుంబాలను శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి పరామర్శించారు. ఆమె వెంట జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, నాయకులు సురేందర్‌రెడ్డి, రాజేందర్, విజయ్‌కుమార్, సునీతారెడ్డి, తిరుపతి, జక్కుల కుమార్, కన్నూరి సదయ్య గురువారెడ్డి, స్వామి, రమేష్ తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను శుక్రవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్. మాజీ జడ్పిటిసి గొర్రె సాగర్ పరామర్శించారు. చిట్యాల మండలం దుత్‌పల్లి గ్రామానికి చెందిన తగంప పైడయ్య, తిర్మల పూర్ గ్రామానికి చెందిన కట్టగాని గోపాల్ మరణించగా వారి భౌతికాయానికి నివాళులు అర్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ మాజీ సర్పంచ్లు పులి వెంకటేష్ లక్కాకుల నారాయణ మాజీ వైస్ ఎంపీపీ నిమ్మగడ్డ రాంబాబు మాజీ ఎంపీటీసీ లు రాసురి మొగిలి పిట్ట సురేష్ నాయకులు పేరుమాండ్ల రవీందర్ ఐలోని కూస ప్రశాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



ప్రజా పాలన కాదు.. ప్రజా వ్యతిరేక పాలన..

● బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పాలన ప్రజా పాలన కాదు.. ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన అని బీఆర్ఎస్ మండల పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు విమర్శించారు. మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న గ్రామ సభలలో ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు అనే పథకాలను అడ్డం పెట్టుకొని రాజకీయ పబ్బం గడుపుతున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దాటి వేయడానికి పథకాలను అడ్డం పెట్టి స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేయకపోతే పథకాలు రావు అనే అపోహలు సృష్టిస్తున్నారని వాటన్నింటిని ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీ పటాపంచల్ చేస్తున్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ ఎంపీపీ లూనావత్ కమలపంతులు, మాజీ ఎంఎంసీ డైరెక్టర్ యుగంధర్‌రావు, మాజీ సర్పంచ్‌లు చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, బానోతు వెంకన్న, బొబ్బాల జనార్దన్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్, బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు బరిగల విజయ, కంటెం యాకాంతం, చింతల శ్రీనివాస్, బర్ల రాజశేఖరరెడ్డి, బొట్ల భాస్కర్, దబ్బెట నరేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలి

● వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్

● ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఐదు శాతం లింగ బేధం లేకుండా రిజర్వేషన్ కల్పించాలని శుక్రవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్ అన్నారు. ఈసందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీవో నరసింహమూర్తికి మండలంలోని వికలాంగులు వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో గుండారపు రమేష్, గువ్వ రఘువర్ధన్, జన్ను రాజయ్య, మామిండ్ల రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

లక్ష డప్పుల వేయి గొంతుల సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-వర్ధన్నపేట




ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో జరుగు లక్ష డప్పులు వేల గొంతుకల భారీ సంస్కృతిక కళ ప్రదర్శనను జయప్రదం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జిల్లా అధ్యక్షుడు కంజర్ల మహేష్‌లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి జరిగే భారీ ప్రదర్శనలో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆర్ఎస్‌పీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో-కన్వీనర్ జంగిలి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే సంక్షేమ ఫలాలు

● ఎంపీడీవో శంకర్‌నాయక్


నవతెలంగాణ-పర్వతగిరి



గ్రామసభల ద్వారానే అర్హులకే సంక్షేమ ఫలాలు అందుతాయని ఎంపీడీవో శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని ఇస్లావత్‌తండాలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రథమ ప్రాధాన్యత పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ ఆర్ఐ కస్నా నాయక్, ఎఈవో స్రవంతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నాటు సారాయి కేంద్రాలపై దాడులు

నవతెలంగాణ-పర్వతగిరి



తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్, వరంగల్ డిప్యూటీ కమిషనర్, వరంగల్ ఎక్సైజ్ గుడుంబా నిర్మూలన కొరకు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ వర్ధన్నపేట పరిధిలోని పర్వతగిరి మండలంలో శుక్రవారం ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. పెద్దతండా, సీత్యతండా, మోత్యతండా, గుగులోతుతండా గ్రామాల పరిసరాలలో వర్ధన్నపేట అధికారులు, సిబ్బంది, డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ వరంగల్ అధికారి, సిబ్బంది కలసి నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇద్దరు వక్తులపై నూనావత్ మోహన్, నూనావత్ భీమాలపై కేసు నమోదు చేశారు. పెద్ద తండాలో 18లీటర్ల నాటు సారాయి, 200 కేజీల నల్ల బెల్లం, 30కేజీల పటిక, 20 కేజీల చక్కర, ఒకమొబైల్ (రెడ్ మీ) ఫోన్ స్వాధీన పరచుకొనిని 700 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. ఈ దాడులలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వరూప, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ వరంగల్, ఇన్స్‌పెక్టర్ రమేశ్‌చందర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్‌పెక్టర్ సరిత, హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్, కానిస్టేబుళ్లు సీహెచ్.రమేశ్‌బాబు, వంశీకృష్ణ, ఇర్ఫాన్, పరుశురాం, సంతోష్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఖానాపురం

ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై సీహెచ్.రఘుపతి అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ గౌస్ పాషా ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక, తెచ్చిన అప్పులు ఎక్కువ కావడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయి గురువారం పురుగుల మందు తాగి అకస్మారక స్థితిలో అప్పారాజుపల్లి, అడ్డరోడ్డు, గూడూరు మండలం క్రాస్ రోడ్డు వద్ద పడి ఉన్నట్లు స్థానికులు గుర్తించినట్లు పేర్కొన్నారు. అనంతరం దగ్గరలో ఉన్న ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపినట్లు తెలిపారు. వైద్యులు పరిశీలించి మెరుగైన వైద్య నిమిత్తం ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మీతి చెందినట్లు తెలిపారు. మీతుని కుమారుడి ఫిర్యాదు మేరకు శవ పంచానామా చేసి మృతదేహాన్ని కుటుంబీకులకు అందించినట్లు వెల్లడించారు.

బాలికల శ్రేయస్సుకు పాటుపడాలి

● బాలల హక్కుల పరిరక్షణ ఫోరం జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి

నవతెలంగాణ-తొర్రూరు



బాలికల శ్రేయస్సుకు అందరూ పాటుపడాలని బాలల హక్కుల పరిరక్షణ ఫోరం జిల్లా అధ్యక్షుడు దొనికెన కుమారస్వామి తెలిపారు. జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని బాలల హక్కుల పరిరక్షణ ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకులంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ నవసమాజ ఆడపిల్లలను చదివించడంతో పాటు, వారి రక్షణకు సమాజం కృషి చేయాల్సిన అవసరముందన్నారు. ఆడపిల్లలు, మహిళలు కష్టం కలిగితే 108, 100కు సమాచారం అందించాలని సూచించారు. బాలికలు ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ పసునూరి వనజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికల సంరక్షణ కోసం కృషి చేయాలి

జూనియర్ సివిల్ జడ్జీ మట్టా సరిత

నవతెలంగాణ-తొర్రూరు

సమాజంలో బాలికల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక జూనియర్ సివిల్‌జడ్జీ, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ మట్టా సరిత అన్నారు. శుక్రవారం స్థానిక బలికల విద్యాలయాన్ని సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బాలికల సంరక్షణ, హక్కు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల, బాలికల సంక్షేమం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాన హక్కులను కల్పించేందుకు శక్తివంతమైన భవిష్యత్తును నిర్మించేందుకు మనమంతా కట్టుబడి ఉండాలని, లింగ వివక్ష లేకుండా ప్రతి బాలిక తన కలలు సాకారం చేసుకునే సమాజాన్ని ఆవిష్కరించాలన్నారు. బాలికలు భవిష్యత్తు శక్తి భారత మాతకు మరో రూపం, భావిభారతం బాలికలకు చేతుల్లో ఉందని, బాలికలు లేకుంటే భవిష్యత్తు అంధకారమని, బాలికల సంరక్షణతో భారతదేశం వెలుగొందాలని ఆశిస్తున్నానన్నారు. బా జాతీయ బాలికల



దినోత్సవ సందర్భంగా మట్టా సరిత అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ మన్నెమ్మ, విద్యార్థినిలు పాల్గొన్నారు.

వేసవిలో కూరగాయల సాగు రైతులకు లాభదాయకం

● ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖాధికారి జినుగు మరియన్న

నవతెలంగాణ-నెల్లికుదురు



వేసవిలో కూరగాయల సాగు రైతులకు లాభదాయకమని ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖాధికారి జినుగు మరియన్న అన్నారు. శుక్రవారం నెల్లికుదురు మండలంలో రతీరాంతండా, బడితండా, నెల్లికుదురు తదితర గ్రామాలలో సాగులో ఉన్న కూరగాయల తోటలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో రైతులు డిమాండ్ ఉన్న పంటలు, కూరగాయల సాగు, పూల సాగు తదితర వాటిని సాగుచేసి రైతులు నికర ఆదాయం పొందాలని, వేసవిలో కూరగాయల సాగు చేపట్టి రైతులు లాభం పొందాలని, మహబూబాబాద్ జిల్లాలో 2,537 ఎకరాలలో రైతులు కూరగాయల సాగు చేయుచున్నారన్నారు. రైతులందరు రైతు ఉత్పత్తి సమాఖ్యలుగా ఏర్పడి, పంట కాలనీలను ఏర్పరుచుకొని, కూరగాయల సాగు చేసి మన జిల్లాలో స్వయం సమృద్ధి సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో బాలాజీనాయక్, రైతులు పాల్గొన్నారు.

బాలికల విద్యను బలోపేతం చేయాలి

● ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్

నవతెలంగాణ-గూడూరు



బాలికల విద్యను బలోపేతం చేయాలని సీతానాగారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ అన్నారు. జనవరి 24 జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం, సీతానగరం ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం వేడుకలను ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ఉద్యోగులతో కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య,సామాజిక ఎదుగుదల వంటి అంశాలపై బాలికలకు అవగాహన కల్పించాలని, కుటుంబంలో ప్రతి ఆడ పిల్లల్ని ఉన్నత చదువులు చదివించాలని, అప్పుడే కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తువులను అందజేశారు. ఈకార్యక్రమంలో కొమ్ములవంచ, ప్రధానోపాధ్యాయులు మడత శ్రీనివాస్, జాటోతు హేమ్లాతండా ప్రధానోపాధ్యాయులు జన్ను రాజమౌళి, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ఉద్యోగులు రమ్య, ఆశ వర్కర్ కవిత, అంగన్‌వాడీ టీచర్ శ్రీలత, ఆయా వీరమ్మలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ..

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మాటేడు గ్రామంలో గ్రామ సీనియర్ నాయకులు బొల్లం వెంకన్న కుమారుడు నవీన్ ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు అలాగే మరో సీనియర్ నాయకులు గండి చెన్నయ్య అత్త ధీకొండ నర్సమ్మ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వసుమర్తి సీతారాములు మాజీ జడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, సీనియర్ నాయకులు పోనుగోటి సోమేశ్వరరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బొంపెల్లికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు అత్త గుందారపు అమృతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం జమాల్ పురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ ఏనుగల్లు గ్రామంలోని దేవేందర్ రావు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గరికపాటి రామారావు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

వీరన్నకు పరామర్శ


నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గుగులోతుతండాకు చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గుగులోతు వీరన్న ప్రమాదవశాత్తు తీవ్ర గాయాలు కాగా వరంగల్ బాలాజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ శుక్రవారం పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. ఆయన వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు చందునాయక్, మాజీ సర్పంచ్ మోతీలాల్, లక్ పతి, పూల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

● మండల మైనార్టీ నాయకులు ఎస్‌కే.అక్బర్ పాషా

నవతెలంగాణ-పర్వతగిరి



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ నాయకులు ఎస్‌కే.అక్బర్ పాషా అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈపథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని ఇందులో ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. గ్రామాల్లో ఎవరు ఆందోళన చెందవద్దని, ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దన్నారు. వారు చేసే కపట ప్రయత్నాలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ శ్రేణులను కోరారు.



కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాలు చేరువ...!

● మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

కాంగ్రెస్ పాలనలో సంక్షేమం పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ భరోసాతో ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. శుక్రవారం మరిపెడ (బంగ్లా)లో సీతారామాలయంలో గల సీతారాములవారిని దర్శనం చేసుకున్న ఆయన ఈసందర్భంగా వ్యాఖ్యానించారు. స్థానిక రాజకీయ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. వారి వెంట మాజీ మంత్రి ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరదరాజేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నూకల అభినవ్‌రెడ్డి, మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, గంట్ల రంగారెడ్డి, మాజీ సర్పంచ్ రామ్‌లాల్, మాజీ ఎంపీటీసీ అంబరీష, మెంచు అశోక్, అఫ్జల్, గుండగాని సుందర్‌గౌడ్, ఎస్‌కే.అఫ్జల్, గుడి కమిటీ సభ్యులు గంట్ల రంగారెడ్డి, ఉల్లి శ్రీనివాస్, మురళీకృష్ణ, రూప్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేత్రదానం చేద్దాం.. కలకాలం జీవిద్దాం..

నవతెలంగాణ-మరిపెడ



చనిపోయిన ఒక వ్యక్తి నేత్రదానంతో అంధులైన ఇద్దరికి జీవితాల్లో వెలుగులు నింపవచ్చునని, నేత్రదానం ద్వారా వ్యక్తి మరణించిన అతని కళ్లు జీవిస్తూ ప్రపంచాన్ని చూస్తూనే ఉంటాయని ఖమ్మం ఐ బ్యాంకు సెక్రటరి ఆర్ఎ.పద్మనాభం అన్నారు. మరిపెడ మున్సిపాలిటీకి చెందిన వుల్లి ప్రమీల (65) అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆమె నేత్రాలను భర్త వుల్లి సోమయ్య, కుమారులు వుల్లి శేఖర్, వుల్లి శ్రీనివాస్ ఖమ్మం ఐ బ్యాంకుకు దానం చేశారు. మాఅమ్మ చనిపోయిన ఆమె నేత్రాలు అంధులకు చూపును ప్రసాదించడం మాకు ఎంతో అదీష్టమన్నారు. ఈకార్యక్రమంలో ఐ బ్యాంకు టెక్నిషియన్ అంబేద్కర్. మణిదీప్, బుద్ధ శ్రీనివాస్, కనకశేఖర్, ఆర్యవైశ్యసంఘం బాధ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ రవిచంద్ర జన్మదిన వేడుకలు..

● వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద శుక్రవారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకొని ఘనంగా నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు గ్రామంలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, పీఎసీఎస్ చైర్మన్ ధీకొండ వెంకన్న, వద్దిరాజు చిన్న వెంకన్న, జాటోతు హరిచంద్‌నాయక్, గండు నాగన్న, పింగిలి శ్రీనివాస్, మామిడి శోభన్ బాబు, సత్తూరి యాదగిరి, పప్పుల వెంకన్న, శ్రీధర్, ఉమా గాని మల్లయ్య, గుజ్జునూరి వెంకన్న, రామన్ననాయక్, మంగ్యానాయక్, పరుపాటి రాజేందర్ రెడ్డి, గోపందాస్ కృష్ణ, బూర రజినీకాంత్, పసునూరి శ్రీకాంత్, నాగేల్లి సుధీర్, మహేందర్, శ్రీను, మనోజ్, అశోక్, వెంకన్న, లింగన్న, కృష్ణ కాంత్, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

● మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని వద్దిరాజు నారాయణ మెమోరియల్ పార్కులో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు గౌరవ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలోని అనేక మారుమూల ప్రాంతాలకు రవిచంద్ర సేవలు చిరస్మరణీయమన్నారు. ఇనుగుర్తి గ్రామంలో పుట్టడం మా అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కుల సంఘం అధ్యక్షులు, సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు ఉపాధ్యాయులుగా, వివిధ శాఖల అధికారులుగా విధులు నిర్వహించి భవిష్యత్ కలల స్వీయానుభూతుని పొందారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, నారాయణ, లక్ష్మయ్య, ప్రభాకర్, పాపయ్య, వీరస్వామి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 28న వాహనాల వేలం

అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ప్రవీణ్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడిన వాహనాలను ఈనెల 28న పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ రాజేశుని ప్రవీణ్ శుక్రవారం తెలిపారు. జిల్లా ఎక్సైజ్ సూరింటెండెంట్ కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు వాహనాల బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 28న ఉదయం 8 గంటలకు ఎక్సైజ్ కార్యాలయంలో 50 శాతం డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు. ఈఅవకాశాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

స్వయం ఉపాధి పథకానికి దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో దివ్యాంగులకు స్వయం ఉపాధి పథకం క్రింద ఈఆర్థిక సంవత్సరానికిగాను నాన్ బ్యాంక్ లింకేజి క్రింద మండలానికి, మున్సిపాలిటీకి ఒక్కొక్క యూనిట్లు చొప్పున మొత్తం 21 యూనిట్లు, యూనిట్‌కు రూ.50,000 వేల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందని, అసక్తి, అర్హత ఉన్న దివ్యాంగులు ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఆన్‌లైన్ **www.tgobmms.cgg.gov.in** నుందు దరఖాస్తు చేసుకొని, దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయం, మున్సిపాలిటీ నందు అందజేయవలసిందిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎం. ధనమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు 9133415312, 9177260816 పైన తెలిపిన మొబైల్ నెంబర్లలో సంప్రదించాలన్నారు.

సోమయ్య మృతి పార్టీకి తీరని లోటు

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చామకూరి సోమయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. మండలంలోని వెలికట్ట గ్రామంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు శుక్రవారం సందర్శించి సోమయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉమ్మడి వెలికట్ట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా మండల నాయకురాలు మాలోతు సునీత రాజేందర్ రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల నర్సింహారెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోతు రవినాయక్, కాంగ్రెస్ పార్టీ వెలికట్ట గ్రామ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్, రాజు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బందు సంజీవ, కాంగ్రెస్ నాయకులు దేశగాని భిక్షపతి, డాక్టర్ వెంకన్న, భోగ కమలాకర్, బంధు వెంకన్న, జాటోతు రాంలాల్, బందు రవీందర్, శంకర్, యాకు నాయక్, జాటోతు శ్రీను, ధీకొండ సమ్మయ్య, కొమ్ము యాకయ్య, సుధాకర్, సోమయ్య, రమేష్, వెంకన్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో లాల్ బహదూర్ పాఠశాలలో విద్యా ర్థులే ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారని పాఠశాల కరస్పాండెంట్ జోగు డాంగయ్య తెలి పారు. ఈసందర్భంగా పాఠ శాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అన్న సామెతగా మా పాఠశాలలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానంలో ఉండాలని పిల్లలను ఆశీర్వదించారు. ఉపాధ్యాయులైన విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది చాలా కష్టసాధ్యమైన విషయమని, ఉపాధ్యాయ వృత్తి సమాజంలో చాలా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సింగారపు శారద స్పందన, పబ్బతి కల్పన, పద్దతి సౌమ్య, బండారు స్వాతి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ..


నవతెలంగాణ- కురవి



గ్రామ శివారు గుజిలితండా ప్రాథమిక పాఠశాల ఇటీవల పున: ప్రారంభం కావడాన్ని సామాజిక మాధ్యమాల్లో చూసిన మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ క్యాంటీన్ నిర్వాహకులు మద్దెల ప్రసన్న-మధుసూదన్ దంపతులు తమ వంతుగా పాఠశాల విద్యార్థులకు సాయం చేయాలనే ఉద్దేశంతో శుక్రవారం విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మద్దెల మధుసూదన్ మాట్లాడుతూ 12 సంవత్సరాల తరువాత గుజిలితండాలో పాఠశాల పున:ప్రారంభం కావడం చాలా గొప్ప విషయమని, భవిష్యత్‌లో పాఠశాలకు ఎదైనా సాయం కావాలంటే తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గుజిలితండా పాఠశాల ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, మంజీర, కొత్తూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగం మనోహర్, సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు, జాటోతు ఝాన్సీ శ్రీను, తులిస్యా, తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్ళి వృద్ధుడు మృతి

నవతెలంగాణ-గార్ల:



చెరువులో చేపలు పట్టడానికి వెళ్ళి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి వృద్ధుడు మతి చెందిన విషాద సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ఎస్‌కే.రియాజ్ పాషా తెలిపిన వివరాల ప్రకారం కారేపల్లి మండలం చీమ్న తండాకు చెందిన గుగులోతు రాములు (60) అనే వృద్ధుడు మండలంలోని పుల్లూరు పెద్ద చెరువులో చేపలు పట్టడానికి చెరువులో దిగి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు గుగులోతు ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

నవతెలంగాణ
జయశంకర్ భూపాలపల్లి-ములుగు
శనివారం జనవరి 25, 2025
www.navatelangana.com

తుడుందెబ్బ జిల్లా అధ్యక్షునిగా పాయం కోటేశ్వరరావు

నవతెలంగాణ-తాడ్వాయి



ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) ములుగు జిల్లా అధ్యక్షుడిగా, తాడ్వాయి మండలం కామారం (పిటి) గ్రామానికి చెందిన పాయం కోటేశ్వరరావును శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పాయం కోటేశ్వరరావు, నాపై నమ్మకంతో నన్ను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు, తుడుందెబ్బ రాష్ట్ర, నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి, వివిధ మండలాల తుడుందెబ్బ నాయకులందరికీ, పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పాయం కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆదివాసి హక్కులు సాధించేందుకు కమిటీలు వేసి, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల తుడుందెబ్బ మండల అధ్యక్షుడు మోకాళ్ల వెంకటేష్, రాష్ట్ర నాయకులు కోరగట్ల లక్ష్మణరావు, తుడుం దెబ్బ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అడవుల సంరక్షణకు ఫారెస్ట్ అధికారుల కృషి అభినందనీయం

అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-తాడ్వాయి

అడవుల సంరక్షణ కోసం ఎఫ్ ఆర్ వో లు, సెక్షన్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్ల కృషి అభినందనీయమని పర్యావరణ, అటవీ, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క లు అన్నారు. శుక్రవారం మండలంలోని మేడారం-రెడ్డిగూడెంలో ఫారెస్ట్ రెంజ్ ఆఫీసర్ క్వార్టర్‌ను, చిలుకలగుట్టలో బిట్ ఆఫీసర్‌ల క్వార్టర్‌లను పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయితిరాజ్, గ్రామీణ అభివద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క లు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, పి సి సి ఎఫ్ ఆర్ఎం డోబ్రియా, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవుల సంరక్షణ కోసం ఫారెస్ట్ అధికారుల చేస్తున్న కృషి అభినందనీయమని, అడవుల సంరక్షణ కోసం అనుక్షణం ఎంతో కష్టపడుతున్నారని, ఇబ్బందులు ఎదురైనా వాటిని ఎదుర్కొని సమాజం బాగుండాలంటే అడవులు బాగుండాలని ఆశయంతో అటవీశాఖ అధికారులు 24/7 పని చేస్తున్నారని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభల పేరుతో మోసం చేస్తున్న కాంగ్రెస్

నవతెలంగాణ-తాడ్వాయి

గ్రామసభల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మరో మారు మోసం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల మండల సమన్వయ కమిటీ సభ్యులు జాజా చంద్రం, రామసాయం శ్రీనివాస్‌రెడ్డి, కొమరయ్యలు అన్నారు. శుక్రవారం లింగాల ఎంపిటిసి పరిధిలో టిఆర్ఎస్ స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీని ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం గత నాలుగు రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభలు బోగస్ సభలుగా మారాయన్నారు. అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరి చేయకుండా కేవలం అర్హులైన లబ్ధిదారులు అని పేర్లు చదువుతూ పేదలను మభ్య పెడుతున్నారన్నారు.స్థానిక ఎన్నికలలో ఓట్లు దండుకోవడం కోసం ఇళ్ళ విషయం తో పాటు, కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మోసాన్ని ప్రజలలో ఎండకట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం లింగాల ఎంపీటీసీ పరిధి స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులుగా తోలెం వెంకటయ్య, చింత రమేష్ ,మోకాళ్ళ బుచ్చి రాములు సుతారి విజయ్ కుమార్, లక్ష్మీనారాయణ, కొమరం చంద్రయ్య, మరికిడి సాంబశివరావు ,పాయం జగన్, చేల శివకుమార్, యాప సతీష్, మొగిలిపెల్లి నారాయణ, ఊకే కాంతారావు, చెన్నూరి అనిల్, పెండకట్ల కష్ణ లను ఏకగ్రీవంగా జిపి సమన్వయ కమిటీ అధ్యక్షుడు చేల సారయ్య అధ్యక్షతన ఎన్నుకున్నారు.

సహకారానికి కొనుగోళ్లు ఊతం !

పిఏసిఎస్ ఆధ్వర్యంలో 1.10.264 క్వింటాళ్ల ధాన్యం సేకరణ

సొసైటీకి ఖరీఫ్ సీజన్లో రూ.45 లక్షల ఆదాయం

ఆర్థికంగా ఎదుగుతున్న తాడిచెర్ల సొసైటీ

లక్ష్యానికి మించి కొనుగోలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో తాడిచెర్ల, మల్లారం,పెద్దతూండ్ల,కొయ్యుర్, వళ్లెంకుంట,ఎడ్లపల్లి, ఆన్‌సాన్‌పల్లి, దుబ్బపేట,అడ్వాలపల్లి గ్రామాల్లో సహకార సంఘం పరిధిలో ఈ ఖరీఫ్ సీజన్లో 13 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించారు. ఈ వానాకాలంలో లక్ష క్వింటాళ్ల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకొని దానికి మించి 1.10.260 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లుగా పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య తెలిపారు.వ్యవసాయ అనుబంధ వ్యాపార రంగాల్లో తాడిచెర్ల సొసైటీ దూసుకెళ్లుతుంది.ధాన్యం కొనుగోళ్ళతో వచ్చే ఆదాయంతో సొంత కార్యాలయ భవనం,ఇతరత్రా ఆస్తులు ఏర్పాటు చేసుకుంది. ఈ వానాకాలం సీజన్లో సన్న వరి సాగు మండలంలో బాగానే విస్తరించింది.సన్న రకం రూ.500 బోనస్ ద్వారా రైతులు దళారులను ఆశ్రయించకుండా సొసైటీలో విక్రయించడానికి మొగ్గు చూపారు.ఒకప్పుడు పాలకుల అవినీతి, రైతులకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక



రుణాలు మంజూరులో నిర్లక్ష్యంగా అభివద్ధిలో వెనుకబడిన వ్యవసాయ సహకార సంఘం క్రమేణా ప్రస్తుత పాలకవర్గంతో వద్ధిలోకి వస్తోంది. ధాన్యం కొనుగోళ్లు, ఎరువులు, విత్తనాల విక్రయాలు తదితర వ్యాపారాలతో సొసైటీ లక్షల్లో సొంత ఆస్తులను సంపాదించుకుంటో%శీ%ది. 2016 నుంచి 2024 యాసంగి సీజన్ వరకు సహకార సంఘంలో రూ.25 లక్షల ఆదాయం కమీషన్ రూపంలో పొందింది.కానీ ఈ ఒక్క ఖరీఫ్ సీజన్లో సేకరించిన దాన్యంతో దాదాపు రూ.45 లక్షలకు మించి సొసైటీకి కమిషన్ రూపేన ఆదాయం రానున్నట్లుగా పాలకవర్గం,సొసైటీ అధికారవర్గం చెబుతున్నారు.



సొంత ఆస్తుల నిర్మాణం

తాడిచెర్ల సహకార సంఘం రూ.20 లక్షలతో ఇప్పటికే గోదాం,సొసైటీ భవనంపై పిట్టా గోడ ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదుగుతోంది. ఇటీవల భవనం చుట్టూ ప్రహరీ,స్ట్రాంగ్ రూమ్ కార్యాలయ సొంత భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉంది.రూ.11.30 లక్షలతో ఆర్చీ కమాన్, సిసి రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నారు.

తప్పిన దళారుల బెడద

పిఏసీఎస్ ద్వారా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంతో దళారుల బెడద రైతులకు తప్పింది. కొనుగోలు కేంద్రాలతో సొసైటీ ఆర్థికంగా ఎదుగుతొంది.ప్రభుత్వం వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, రైతు సంక్షేమ పథకాల అమలు జరుగుతోంది. సకాలంలో రుణాలు ఇవ్వడంతో పాటు రైతుకు అవసరమయ్యే ఎరువులు, విత్తనాలు, అందుబాటులో ఉంచుతున్నాయి. సహకార సంఘాల నూతన భవనాలతో పాటు ధాన్యం నిల్వలకు. ఇతర వ్యాపార రంగాలపై సహకార సంఘాలు దష్టి సారించి ఆర్థికంగా ఎదుగుతున్నాయి.

సొసైటీ అభివృద్ధే ధ్యేయం
: ఇప్ప మొండయ్య... తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్



తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్దే ధ్యేయంగా రైతుల,పాలకవర్గం సమన్వయంతో ముందుకు వెళుతున్నాం. గతంలో ఏనాడు కొనుగోలు చేయని ధాన్యం కొనుగోలు చేశాం. ఖరీఫ్ సీజన్లో మొత్తం 1,639 మంది రైతుల నుంచి 1.10. 260 క్వింటాళ్ల ధాన్యం సేకరించాం. ప్రభుత్వం ఇప్పటికే రూ.22.39.35.680 కోట్లు చెల్లించింది. ఇంకా రూ.3.18 కోట్ల డబ్బులతోపాటు బోనస్. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీదర్ బాబు సహకారంతో నాలుగైదు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయి.

అద్భుత దివి, పర్యాటకులను ఆకర్షించేలా బ్లాక్ బెర్రీ

మంత్రులు కొండా సురేఖ, సీతక్క అధికారులతో కలిసి బ్లాక్ బెర్రీ దివి ప్రారంభోత్సవం

నవతెలంగాణ-తాడ్వాయి



అద్భుత దీవి, పర్యాటకులను ఆకర్షించేలా బ్లాక్ బెర్రీ దివి అని, ఇసుక దివిలో అద్భుతం అని మతి పొగుడుతున్న బ్లాక్ బెర్రీ ఐలాండ్ దివి అని పర్యావరణ అటవీ దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి సంక్షేమ శాఖ మంత్రి సీతక్కల్లు అన్నారు. శుక్రవారం రాత్రి ఎంపీ బలరాం నాయక్ భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్‌యాదవ్, గ్రంథాలయ చైర్మన్ రవిచంద్రలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకతిని ఆస్వాదిస్తూ పర్యాటకులకు ఆహ్లాదం కలిగించే విధంగా, పర్యాటకులను ఆకర్షించే విధంగా, అన్ని ఏర్పాట్లు ఉన్నాయని చాలా బాగా ఏర్పాట్లు చేశారనీ కలెక్టర్ కు అభినందించారు. తెలంగాణలో మొట్టమొదటి ఇసుక దివి "బ్లాక్ బెర్రీ" ఐలాండ్ అని అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ బ్లాక్ బెర్రీ ఐలాండ్ నిర్మించడం జరిగిందని అన్నారు. ఈ అరుదైన అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులను గుర్తించమంటే అక్రమ అరెస్టులు

నవతెలంగాణ-రేగొండ

మండలంంలోని పెద్దంపల్లిలో రెండు రోజులు అధికారులు గ్రామసభ నిర్వహించారు. అర్హులను గుర్తించమని అడిగిన బిఆంˆఎస్ నాయకులు పసుల రత్నాకర్, సకినాల రవీందర్‌ల ను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకొని గ్రామ సభ అనంతరం వదిలేశారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ తెలిపారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల, జాబితాలో చేర్చాలని అడిగినందుకు అరెస్టు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, నాయకులు గోగుల చంద్రకర్ రెడ్డి, తడక శ్రీకాంత్, సకినాల రవీందర్, గుర్రం రమేష్, వజ్జీరు నివాస్ తది తరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి తండ్రి సంగీ రత్నం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న జిల్లా సమన్వయ అధికారి,టీ.జీ.డబ్ల్యూ ఆర్.ఎస్ చిట్యాల ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి మృతుడి ఇంటికి వెళ్లి మృతికి గల కారణాలు తెలుసుకొని పరామర్శించారు. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ,ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టిజిడబ్ల్యూ ఆర్ఎస్ ఉపాధ్యాయులు పి. సంజీవయ్య, ఏ.అమర్, పేరెంట్స్ కమిటీ మెంబర్ కన్నూరి రమేష్, దేవేందర్, త ది త ం ు ల ు పాల్గొన్నారు.